వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 28, మే 2026 16 పేజీలు




బ్రహ్మ ముహూర్తంలో 2లో

# పుష్కర స్నానాలు...

పుణ్యనదీ తీరాలకు పోటెత్తిన భక్తులు...

తెల్లవారుజామున 4:30 గంటలకే పవిత్ర స్నానాలు ఆచరించిన జనం

మంత్రోచ్ఛారణలతో మారుమోగిన ఘాట్లు...

మహాదేవపూర్, మే 27, ప్రభాతవార్త పుష్కర మహోత్సవాల్లో భాగంగా భక్తుల కోలాహలం పీక్ స్టేజికి చేరింది. అత్యంత పవిత్రమైన బ్రహ్మ ముహూర్తంలో నదీ స్నానం ఆచరిస్తే జన్మధన్యమ వుతుందనే నమ్మకంతో భక్తులు తెల్లవారుజాము నుంచే ఘాట్లకు తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజామున 4:30 గంటలకే బ్రహ్మ గడియల్లో వేలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించారు.











## విదేయత, త్యాగానికి ప్రతీక బక్రీద్



2లో

దైవం కోసం త్యాగం చేయడమే బక్రీద్

నేడు ఘనంగా బక్రీద్ పండగ

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** విదేయత, త్యాగానికి ప్రతీకగా బ్రకీద్ పర్వదినాన్ని జరుపుకుంటారు. దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ కలలో ఇబ్రహీంను ఆదేశించడంతో దానికి ఇబ్రహీం సిద్ధం కాగా దాన్ని స్వీకరించి ఇస్మాయిల్‌కు బదులుగా స్వర్గం నుండి ఒక పొట్టేలును పంపి ఖుర్బాని చేయడమే బక్రీద్ పండుగ ప్రత్యేకత. ఇబ్రహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించినదే 'ఈదుల్ అజ్ హ' బక్రీద్ పండుగ.







# విదేయత, త్యాగానికి ప్రతీక బక్రీద్

## దైవం కోసం త్యాగం చేయడమే బక్రీద్

## నేడు ఘనంగా బక్రీద్ పండగ

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** విదేయత, త్యాగానికి ప్రతీకగా బ్రకీద్ పర్వదినాన్ని జరుపుకుంటారు. దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ఏకైక కుమారుడైన ఇస్మాయిల్‌ను ఖుర్బానీ చేయాలని అల్లాహ్ కలలో ఇబ్రహీంను ఆదేశించడంతో దానికి ఇబ్రహీం సిద్ధం కాగా దాన్ని స్వీకరించి ఇస్మాయిల్‌కు బదులుగా స్వర్గం నుండి ఒక పొట్టేలును పంపి ఖుర్బాని చేయడమే బక్రీద్ పండుగ ప్రత్యేకత. ఇబ్రహీం త్యాగానికి ప్రతిఫలంగా ప్రాప్తించినదే 'ఈదుల్ అజ్ హ' బక్రీద్ పండుగ.

ముస్లింలు జరుపుకునే రెండు ప్రధానమైన పండుగల్లో మొదటిది రంజాన్ కాగా రెండవది బక్రీద్. బక్రీద్‌ను ఈద్ ఉల్ - అద్ హ అని కూడా పిలుస్తారు. ఈ పండుగను త్యాగానికి, విదేయతకు ప్రతీకగా ముస్లింలు భావిస్తారు. ఈ పండుగను ప్రవక్త ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం, దేవుడైన అల్లాహ్ పట్ల చూపించిన విదేయతను, త్యాగాన్ని గుర్తుచేస్తుంది.

### బక్రీద్ చరిత్ర:

ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హాజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను జరుపుకుంటారు. ఒకసారి హజరత్ ఇబ్రహీం సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రాణానికి ప్రాణమైన ఎంతో కాలం వేచి ఉండగా కలిగిన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ సల్లల్లాహు అలైహి వసల్లంను త్యాగం చేయాలని కలకంటాడు. ఈ కలను దేవుని సందేశంగా భావించడమే గాక ఈ కలయే అల్లాహ్ అదేశంగా అంగీకరించి తన పదేళ్ల కుమారుడైన ఇస్మాయిల్‌ను దైవమార్గంలో బలి ఇవ్వాలని నిర్ణయించుకుంటాడు. కుమారున్ని బలి ఇచ్చే సమయానికి కుమారునికి బదులుగా అల్లా స్వర్గం నుండి ఓ పొట్టేలును పంపి కుర్బాని చేయమని చెప్పడమే ఈ పండుగ ప్రత్యేకత.

### హాజ్‌యాత్ర:

ఇస్లామిక్ క్యాలెండర్ జిల్ హాజ్ మాసం పదొవ తేదిన జరుపుకునే బ్రకీద్ పండుగ రోజునే పవిత్ర మక్కాలో హాజ్ కూడా ప్రారంభమవుతుంది. ఇస్లాం మతంలో ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హాజ్ తీర్థయాత్రను కూడా ముస్లింలు ఈ మాసంలోనే ఆచరిస్తారు. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రీగా పెర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హాజ్ యాత్ర చేయాలని కోరుకుంటారు. అరబ్ దేశమైన సౌది అరేబియాలోని మక్కా నగరంలో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ మసీదులో కిబ్లా వైపు ప్రార్థనలు చేస్తారు. హాజ్‌యాత్రకు వెళ్లిన వారు మక్కా నుండి మదీనాకు వెళ్లి మహ్మద్ ప్రవక్క సమాధిని తప్పక సందర్శిస్తారు.

### ఖుర్బాని:

బక్రీద్‌లో బకర్ అనగా జంతువు, ఈద్ అనగా పండుగనే అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ఇచ్చే పండుగ కావున ఈద్ ఉల్-జహా అని కూడా



అంటారు. దైవం కోసం త్యాగం చేయడం అనే భావం దీనిలో దాగి ఉంది. ప్రాణ వేనుకాడనిదే ఖుర్బాని పరమార్థమని ముస్లింలో విశ్వాసం. అయితే ఖుర్బాని అంటే రక్తమాంసాలను సమర్పించడం కాదు హృదయంలో జనించే త్యాగం, సమర్పణ అనే భావాలకు ప్రతిరూపం. ఖుర్బానిలో మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేద ప్రజలకు, రెండవ భాగం బంధువులకు, మూడవ భాగం తన కుటుంబం కోసం పూర్తి నిస్వార్థంతో సమభావంతో వినియోగించాలి. ఖుర్బాని సమర్పించే జంతువులకు అవయవ లోపం ఉండ రాదు అవి పూర్తి ఆరోగ్యంగా ఉండాలి. ఒంటె, మేక, గొర్రెను దైవమార్గంలో సమర్పించవచ్చును. ఐదేళ్ల వయస్సు పైబడిన ఒంటె, రెండేళ్ల పైబడిన ఎద్దు, కనీసం ఏడాది వయసున్న మేక, గొర్రెలు ఖుర్బానికి అర్హతగా పెర్కొంటారు. కుర్బాని చేసే వ్యక్తి వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం, తీసుకోవడం చేయరాదు. స్తోమత కలిగిన ప్రతి ముస్లిం ఖుర్బానిని విధిగా ఆచరించాలి.

### ఖుర్బాని అంటే జంతు బలి కాదు : ఎం.డి హరుణ్:



ఖుర్బాని అంటే జంతు బలి కాదు, మానవుడు దైవమార్గంలో తన సర్వస్వాన్ని త్యాజిస్తానని చేసే ప్రకటన. దైవాన్ని విశ్వసించడం, దైవమార్గం లో తన జీవితాన్ని గడపడం, మాన వులందరూ సమానమని నమ్మడం, చెడును నిరోదించడం, మంచిని పెం చడం, కష్టాలలో సహనాన్ని వహిం చడం, త్యాగనిరతిని చూపడం, దాతృత్వాన్ని కలిగి ఉండమనే సందేశాన్ని బక్రీద్ పండుగ తెలియ జేస్తుంది. ఖుర్బానీ మాంసాన్ని పేదలకు పంచడం ద్వారా పేదల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలనే సందేశాన్ని బక్రీద్ పండుగ అందజేస్తుంది. అంతేగాక ఈ పండుగ త్యాగం, గొప్పతనాన్ని తెలుపుతుంది. బక్రిద్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మహబూబాబాద్ పట్టణంలోని ముస్లింలు అందరు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సమీపంలోని ఈద్గా వద్ద ఉదయం 7గంటల సమయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. అనంతరం ఖబరాస్తాన్ వెళ్లి పెద్దలను తలుచుకొని దీవెనలు తీసుకుంటారు.



## బ్రహ్మ ముహూర్తంలో

# పుష్కర స్నానాలు...

### పుణ్యనదీ తీరాలకుటెటె పోటెత్తిన భక్తులు...

### తెల్లవారుజామున 4:30 గంటలకే పవిత్ర స్నానాలు ఆచరించిన జనం

### మంత్రోచ్ఛారణలతో మారుమోగిన ఘాట్లు...

**మహాదేవపూర్, మే 27,** ప్రభాతవార్త పుష్కర మహోత్సవాల్లో భాగంగా భక్తుల కోలాహలం పీక్ స్టేజీకి చేరింది. అత్యంత పవిత్రమైన బ్రహ్మ ముహూర్తంలో నదీ స్నానం ఆచరిస్తే జన్మధన్యమవుతుందనే నమ్మకంతో భక్తులు తెల్లవారుజాము నుంచే ఘాట్లకు తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజామున 4:30 గంటలకే బ్రహ్మ గడియల్లో వేలాది మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించారు. వేకువజామునే చలిని సైతం లెక్కచేయకుండా వృద్ధులు, మహిళలు, పిల్లలు పవిత్ర నదిలో మునకలు వేశారు. నదీ తీరాలన్నీ భక్తుల హరహర మహాదేవ నామస్మరణలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఆధ్యాత్మికంగా మారిపోయాయి. పుష్కర స్నానం అనంతరం భక్తులు నదీ తీరంలో పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు వదిలారు. అనంతరం సమీప దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఘాట్ల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. లైటింగ్, తాగునీరు, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా గజ ఈతగాళ్లను, విపత్తు నిర్వహణ బృందాలను రంగంలోకి దించారు.

## కాళేశ్వరం సరస్వతి

## అంత్య పుష్కరాలలో పేరిణి నృత్య వైభవం...

**మహాదేవపూర్, మే 27,** ప్రభాతవార్త కాళేశ్వరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న పవిత్ర సరస్వతి అంత్య పుష్కరాలు సందర్భంగా దేవాదాయ శాఖ సహకారంతో పరంపర ఫౌండేషన్ నిర్వహిస్తున్న"గుడి సంబరాలు" సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా నటరాజ కళాకృష్ణ నృత్య జ్యోతి అకాడమీ వ్యవస్థాపకులు, ప్రముఖ నాట్యాచార్యులు గురుశ్రీ గజ్జెల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కళాకారుల బృందం అద్భుతమైన పేరిణి నృత్య ప్రదర్శనను అందించారు. తెలంగాణ వైభవానికి ప్రతీకగా నిలిచే పేరిణి శివతాండవ నృత్యాన్ని ఉత్సాహభరితంగా ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.కార్యక్రమంలో భాగంగా పురుష కళాకారులు మేళాప్రాప్తి, తహన విన్యాసాలు, శివ పంచభూత శబ్దాలు ప్రదర్శించి పేరిణి నృత్యంలోని వీరరసాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళా కళాకారులు స్వాగత నృత్యం, గణపతి గద్య, దేవి కైవార నర్తనం, భవాని కౌతం వంటి అంశాలను భావప్రధానంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.చివరగా "సత్యం శివం సుందరం" అనే అంశాన్ని స్త్రీ, పురుష కళాకారులు జుగల్‌బందీ రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. లయ, తాళం, హావభావాలు, సమన్వయంతో సాగిన ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పేరిణి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు ఇమంది వెంకట పైడరావు, తొడసం గురుదేవ్, రేగుల చందు, తోడెంగా సంతోష్, మర్కల లోహిత్, ఆరే నరేష్, మూగు సాయి కపిల్, అన్నెల దేవి రాజేష్, పల్నాటి శ్రీజ, బండారి వైష్ణవి, బండారి తేజస్విని, రామచరణి, గడ్డం విద్యశ్రీ, జక్కోజు సుఘందిని, పిడిషోజు సమీక్ష, జెట్టి రిత్విక పాల్గొన్నారు.సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ సంప్రదాయ కళారూపాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ కాళేశ్వరాన్ని ఆధ్యాత్మికసాంస్కృతిక కేంద్రంగా నిలుపుతున్నాయి.

















# విద్యుత్ హైటెన్షన్ పోల్స్‌ఏర్పాటుపై గ్రామస్తులతో అధికారుల చర్చ

**- సహకరించాలని ఆర్డీవో గోపీరాం, ఏడీఈ వేణుగోపాల్ సూచన**

*బచ్చన్నపేట, మే 27 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట 33 సబ్‌స్టేషన్‌కు పోచన్నపేట కాశీనగర్ శివారులోని సోలార్‌ప్లాంట్ నుంచి విద్యుత్ సరఫరాకోసం ఏర్పాటుచేస్తున్న హైటెన్షన్ విద్యుత్ పోల్స్ పనులను అడ్డుకోవడం సరైందికాదని ఆర్డీవో గోపిరామ్, జిల్లా ఏడీఈ వేణుగోపాల్ గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని ఆర్ అండ్ బి రహదారి సమీపంలో 50మీటర్ల లోపు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడంపై కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తంచేయడంతో బుధవారం అధికారులు సంఘటనస్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఒకరికొకరు అడ్డుకుంటే అభివృద్ధిపనులు ముందుకు సాగవన్నారు. నాడు రామగుండం నుంచి విద్యుత్ సరఫరా కూడా ఇలాగే ప్రజల సహకారంతోనే సాధ్యమైందని, విద్యుత్ సమస్య అందరిదీ కావడంతో అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోచన్నపేట కాశీనగర్ నుంచి బచ్చన్నపేట సబ్‌స్టేషన్‌కు సోలార్ విద్యుత్ అందుబాటులోకి రావడం వల్ల ఇకపై నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని చెప్పారు. రైతుల వ్యవసాయ పంప్‌సెట్లకు, గృహ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా కొందరు అనవసరంగా పనులను అడ్డుకోవడం తగదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం గ్రామస్తులు కూడా సహకరిస్తామని హామీఇవ్వడంతో కాంట్రాక్టర్ రాజు ఆధ్వర్యంలో పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. గ్రామానికి అవసరమైన కనీస వసతుల కల్పనలో పూర్తిసహకారం అందిస్తామని, అయితే అనవసర అంశాల్లో జోక్యం చేసుకోవద్దని సీఐ అబ్బయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్, ఏడీఈ వేణుగోపాల్, సీఐ అబ్బయ్య, తహసీల్దార్ హుస్సేన్, ఎస్సై శ్రీకాంత్, ఈఈ రాజకుమార్, సర్పంచ్ ఫిరోజొద్దీన్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పార్టీ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

*బచ్చన్నపేట, మే 27 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామసర్పంచ్ నల్ల సిద్దినర్సమ్మ – మల్లయ్యల కుమారుడు నల్ల వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో అకాలమరణం



చెందాడు. ఈఘటనపై జనగామ మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె బసిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకుని పుత్రశోకంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తనవంతు సహాయంగా రూ.10వేలనగదును తక్షణ ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో మండలఉపాధ్యక్షుడు గార్లపాటి మహిపాల్‌రెడ్డి, మినులాపురం జలంధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కామిడి బుచ్చిరెడ్డి, శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బలాగోని కనుకయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు చెప్పాల కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూకు ఘన నివాళి

*కొడకండ్ల, మే 27 ప్రభాతవార్త :*

మాజీప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కొడకండ్ల మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యెన్నంశ్రీనివాస్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ సేవలను ప్రజలు ఎన్నటికీ మరిచిపోనివన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నెహ్రూ చేసిన స్వాతంత్ర్య పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మధుసూదన్, నాయకులు బత్తుల వెంకన్న, కోట రాజు, కప్పల రంగయ్య, అందె అరుణ్‌కుమార్, మార్గం వంశీకృష్ణ, దామోదర్, జంగిలి రామ, మార్గం రవీందర్, అందె మల్లేష్, మసురం మనోహర్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్ జగన్‌ను కలిసిన బొడ్డు ప్రవీణ్

*బచ్చన్నపేట, మే 27 ప్రభాతవార్త :*

బచ్చన్నపేటకు చెందిన వైఎస్ జగన్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావాలని గతంలో సైకిల్‌యాత్ర చేపట్టినట్లు తెలిపారు. గతతొమ్మిది నెలలుగా వందకు పైగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించానని చెప్పారు. దేవాలయాల్లో మోకాళ్లపై మెట్లుఎక్కి ప్రార్థనలు చేయడంతోపాటు 101కొబ్బరికాయలు కొట్టానన్నారు. అలాగే చర్చిల్లో మోకాళ్లపై నడిచి ప్రార్థనలు చేయగా, మసీదుల్లో కూడా మొక్కులు పెట్టినట్లు తెలిపారు. జగన్ సీఎంకావాలని మొత్తం 10,100 కొబ్బరికాయలు కొట్టినట్లు వెల్లడించారు. భద్రాచలం దేవాలయం నుంచి విజయవాడ వరకు పాదయాత్ర నిర్వహించి, విజయవాడ కనకదుర్గమ్మ, భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో జగన్ మళ్లీ సీఎం కావాలని కోరుకున్నానన్నారు. అనంతరం మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ, తనపై అభిమానంతో చేస్తున్న కార్యక్రమాలకు పూర్తిమద్దతు ఉంటుందని బొడ్డు ప్రవీణ్‌కు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఇకపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మరో వంద దేవాలయాలను దర్శించుకుని జగన్ సీఎం కావాలని ప్రార్థనలు కొనసాగిస్తానని బొడ్డు ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ చిరునవ్వుతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైఎస్ కుటుంబంనుంచి బొడ్డు ప్రవీణ్‌కు మద్దతు ఉంటుందని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.






# బావిలో మట్టి దిమ్మలు పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది**

*నెల్లికుదురు మే 27 ప్రభాతవార్త :*

మండలం లోని జామ తండా శివారు శంకర్ నాయక్ తండాలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. తండాకు చెందిన గుగులోత్ శంకర్ (50) అనే వ్యక్తి తన సొంత వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న క్రమంలో ఒక్కసారిగా బావి పైభాగం నుండి భారీ మట్టి దిమ్మలు విరిగి అతనిపై పడిపోయాయి. ఈ ప్రమాదంలో శంకర్ తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా అతని మర్మంగాలకు మట్టి దిమ్మల బరువుకు తీవ్రంగా గాయమై రక్తస్రావమైంది. ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న శంకర్‌ను స్థానికులు వెంటనే '108' కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఈఎంటి వీరన్న, పైలట్ ప్రశాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని . బాధితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో, పైలట్ ప్రశాంత్ వేగంగా అంబులెన్స్‌ను మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చేర్చారు. మార్గమధ్యలో ఈఎంటి వీరన్న బాధితునికి అత్యవసర ప్రథమ చికిత్స అందిస్తూ ఊపిరి నిలిపారు. వైద్యులు తక్షణమే స్పందించి శంకర్‌కు అత్యవసర వైద్యం అందించారు. '108' సిబ్బంది సమయస్ఫూర్తితో, వేగంగా ఆసుపత్రికి చేర్చడం వల్లే శంకర్ ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడని వైద్యులు స్పష్టం చేశారు. సమయానికి స్పందించి ఒక నిరుపేద ప్రాణాన్ని కాపాడిన ఈఎంటి వీరన్న, పైలట్ ప్రశాంత్ లకు శంకర్ నాయక్ తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు



# రెండు బైక్‌లు ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

*నర్మెట, మే 27 ప్రభాతవార్త :*

రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన



నర్మెట మండలకేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్మాపురం గ్రామానికి చెందిన వెంకటయ్య తన ఎక్సెల్ వాహనంపై నర్మెటకు వస్తుండగా ఇదేక్రమంలో వలసకూలీ హర్షవర్ధన్ తన హీరోహోండా బైక్‌పై అమ్మాపురం వైపు వెళ్లుతు మండలకేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో రెండుబైక్‌లు ఢీకొన్నాయి. ఈఘటనలో హర్షవర్ధన్‌కు తీవ్రగాయాలు కాగా, 108లో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న బీజేపీ

*రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త :*

రైతులపట్ల కేంద్రంలో ఉన్న బిజెపిప్రభుత్వం రైతులు నట్టేట ముంచుతుందని ఖిలాషాపురం ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ అన్నారు. బుధవారం వారు రఘునాథపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో బీజేపీపార్టీ నిర్వహించిన రైతుభరోసా బస్‌యాత్ర పూర్తిగా రాజకీయ ప్రయోజనాలకోసం చేసిన నాటకమేతప్ప రైతులపట్ల నిజమైన చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. తెలంగాణరాష్ట్రంలో రైతులసంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా, ఉచితవిద్యుత్, పంటలకు మద్దతుధర, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణవంటి అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే, బీజేపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంచేస్తున్నారన్నారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. ఎరువుల ధరలు, డీజిల్ ధరలు, వ్యవసాయ



ఖర్చులు పెరిగిన విషయంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రైతులపట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు రావాల్సిన నిధులు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ధాన్యం కొనుగోలు అంశాలపై కేంద్రప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.




## వడదెబ్బతో వ్యక్తి మృతి

**అనాథలైన ముగ్గురు చిన్నపిల్లలు**

**కుటుంబాన్ని కోల్పోయిన నిరుపేద కుటుంబం**

**ఆదుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

మహాముత్తారం, మే 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మంచినీళ్ల శివ లక్ష్మయ్య (45) వడదెబ్బతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తీవ్రమైన ఎండల కారణంగా శివ లక్ష్మయ్య ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోయారు. మృతుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పిల్లలందరూ చాలా చిన్నవాళ్లు కావడం, కుటుంబం అత్యంత నిరుపేద స్థితిలో ఉండడంతో ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. చిన్న పిల్లల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ అధికారులు స్పందించి, బాధిత నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, పిల్లల చదువులకు సహాయం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సీఈవో సుమ్మిట్ కు రవికుమార్ ఎంపిక

కాజిపేట్ మండల్ మే21(ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను కలిపి ఎల్ఐసి లో సౌత్ సెంట్రల్ జోన్అంటారు.భారతీయ జీవిత భీమా సంస్థ వరంగల్ డివిజన్, హన్మకొండ శాఖలో వికాసాధికారిగా పనిచేస్తున్న శ్రీ కె.రవికుమార్ గారు మే నెలలో 1,56,98,000/ ప్రీమియం సేకరించి, అత్యున్నత ఎల్ఐసి సీఈవో సుమ్మిట్ లెవెల్ 4 కు అర్హత సాధించిన ఏకైక వికసాధికారిగా మూడు రాష్ట్రాలలో నిలిచారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు కె.రవికుమార్ కు ఉద్యోగం లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## ఈసీజీ పేపర్ లేక ఆగిన గుండె పరీక్షలు

## స్పందించిన సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న నిరక్ష ్యం రోగులకు పెద్ద కష్టంగా మారింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఈసీజీ మిషన్‌కు పేపర్ రోల్ అయిపోవడంతో గుండె సంబంధిత పరీక్షల కోసం వచ్చిన రోగులకు నిరాశే ఎదురైంది. పరీక్షలు జరగకపోవడంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కొందరు రోగులు సర్పంచ్ పబ్బు సతీష్ దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ సతీష్ వెంటనే స్పందించి, సొంత ఖర్చులతో రెండు ఈసీజీ పేపర్ రోల్స్‌ను తెప్పించారు. బుధవారం ఆయన స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వైద్యాధికారికి ఆ రోల్స్‌ను అందజేశారు. దీంతో నిలిచిపోయిన గుండె పరీక్షలు మళ్లీ ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, "ఆసుపత్రిలో చిన్నచిన్న సామాగ్రి లేకపోవడం వల్ల రోగులకు అత్యవసర వైద్య పరీక్షలు ఆగిపోకూడదు. ముందుగానే అన్ని ఏర్పాట్లు చూసుకుని రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. ప్రాణాలతో చెలగాటం ఆడే నిరక్ష ్యం ఇక్కడ పనికిరాదు" అని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని రోగులకు భరోసా ఇచ్చారు.సర్పంచ్ తక్షణ స్పందనపై రోగులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇలా బాధ్యతగా వ్యవహరిస్తే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కాళేశ్వరం ఆలయానికి పోటెత్తిన భక్తులు

**క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు**

**ప్రత్యేక ఏర్పాట్లు**

**సూర్యోదయం నుంచే పెరిగిన రద్దీ**

మహాదేవపూర్, మే 27, ప్రభాతవార్త

బుధవారం సెలవు దినం కాకపోయినప్పటికీ, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. సూర్యోదయం నుంచే పెరిగిన రద్దీమహాపుణ్యక్షేత్రం అయినప్పటికి త్రివేణీ





సంగమ తీరమైన కాళేశ్వరం ఉదయం నుంచే భక్తుల కోలాహాలంతో నిండిపోయింది. పవిత్ర స్నానాలను భక్తులు ముందుగా గోదావరి, ప్రాణహిత నదుల సంగమ తీరంలో ఆచరించారు. ఆ తర్వాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు. ఆలయ అధికారుల ప్రత్యేక ఏర్పాట్లునిరంతర పర్యవేక్షణ: ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు, పాలు అందించారు. స్వామివారికి జరిగే అభిషేకాలు, అర్చనలలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో టికెట్లు కొనుగోలు చేశారు. ఎక్కడా తోపులాటలు జరగకుండా ఆలయ ఈఓ ఆధ్వర్యంలో సిబ్బంది, పోలీసులు భద్రతను పర్యవేక్షి ంచారు.



## నవభారత నిర్మాత.. జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మే 27, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :

భారతదేశ తొలి ప్రధాని, నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి కార్యక్రమం బుధవారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ భవనంలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, గ్రంధాలయ ఛైర్మన్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో సర్వస్వం కోల్పోయిన భారతదేశాన్ని ఒక శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత నెహ్రూ గారిదే నని కొనియాడారు.. సున్నా నుండి మొదలైన మన దేశ ప్రస్థానాన్ని, ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఆధునిక భారత శిల్పి, నాగార్జున సాగర్ భారీ ప్రాజెక్టులు, బీహెచ్ఈఎల్, హెచ్ ఏ ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ఉక్కు కర్మాగారాలను స్థాపించింది నెహ్రూనె నని గుర్తు చేశారు. నేడు భారతదేశం ఐటీ, స్పేస్ రంగంలో దూసుకుపోతుందంటే దానికి పునాది నెహ్రూనె నని, దేశంలో ఐఐటి లు, ఐఐఎం లు, ఏఐఐఎంఎస్, ఐ ఎస్ ఆర్ ఓ వంటి అత్యున్నత సంస్థలను స్థాపించి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుందా అని ప్రపంచ దేశాలు హేళన చేశారు. కానీ నెహ్రూ బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలకు, పార్లమెంటరీ విధానానికి పునాది వేసి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపారని, ప్రపంచ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఉన్నప్పుడు, ఏ అగ్రరాజ్యాల వైపూ వెళ్లకుండా "అలీన విధానాన్ని" తీసుకొచ్చి, ప్రపంచ శాంతి కోసం ఖిపంచశీలఖి సూత్రాలను ప్రతిపాదించారని, భావి భారత పౌరులైన పిల్లల కోసమే ఆయన జీవితాన్ని అంకితం చేశారు అందుకే పిల్లలంతా ఆయన్ను ప్రేమగా చాచా నెహ్రూ అని పిలుచుకుంటారని కొనియాడారు నెహ్రూ కేవలం కాంగ్రెస్ నాయకుడు మాత్రమే కాదు ఈ దేశ ప్రతిష్టను హిమాలయంత ఎత్తుకు తీసుకెళ్లే మహోన్నత వ్యక్తి ఆయన వేసిన పునాదులపైనే నేడు భారతదేశంలో నిలబడిందని నేడు కొందరు చరిత్రను విస్మరించి నెహ్రూపై బురద జల్లాలని చూస్తున్నారని అన్నారు. కానీ ఈ దేశ చరిత్రలో నుండి, ప్రజల గుండెల్లో నుండి నెహ్రూ పేర్లు ఎవరు చెరిపి వేయలేరని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.



## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**డీఆర్డీఓ పీడీ మేన శ్రీను**

నడికూడ మే 27(ప్రభత వార్త) :



జాతీయ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం రోజు నడికూడ ఎంపీడీవో రామక్రిష్ణ తో కలిసి డిఆర్డిఓ పిడి మేన శీను నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలోని ఈదులకుంట చెరువులో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కూలీలకు కల్పిస్తున్న కనీస వసతుల గురించి ఆరా తీశారు, అలాగే మట్టి పనులలో నాణ్యత పరిమాణాలు పాటించే విధంగా పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండలు పెరిగిపోవడంతో కూలీలు వడదెబ్బ తగలకుండా ఉదయం పూట పనులు త్వరగా పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని వారికి సూచించారు. వంద రోజుల పని దినాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ఉపాధి కూలీల సంఖ్య గణనీయంగా ఉందని ఇలాగే కొనసాగించాలని అధికారులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, శ్రీధర్ రావు, సర్పంచ్ బండి రేణుక, ఉప సర్పంచ్ ఎం శ్రీనివాసరెడ్డి, ఏపీవో, ఈసీ, పంచాయతీ కార్యదర్శి , టి ఏ, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డు సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు



## మునగ తోటను పరిశీలించిన ఎంపిడివో

నెక్కొండ, మే 27, ప్రభాతవార్త



మండలంలోని చంద్రుగొండలో మునగ తోటల సాగు పేరుతో ఉపాధిహామీ పథకం నిధుల దుర్వినియోగం చేసారని గ్రామస్థులు ఎంపీడీఓకి ఫిర్యాదు చేయగా బుదవారం డీఆర్‌డీఏ పీడీ నాగపద్మజ, ఎంపీడీఓ లావణ్య భూములను పరిశీలించారు. 40 మంది రైతులకు ఒక్కొక్కరికి 1 లక్ష నుండి 150000 ల రూపాయల మునుగా తోట పేరుతో సాంక్షన్ తీసుకొని ఒక మొక్క కూడా నాటకుండా ఇప్పటికే సగం పేమెంట్ డ్రా చేసి అధికారులతో కుమ్మకై కాంగ్రెస్ నాయకులు,అధికారులు భూములు పరిశిలించగా 40 మంది రైతులలో కేవలం 4 రైతుల భూములలో మొక్కలు ఉన్నట్టు,మిగతా 36 మంది రైతులలో మొలక కూడా లేనట్టు గుర్తించారు. దీనిపై వారు మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు తెలిపారు. గ్రామ రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రు వర్ధంతి

గార్ల,మే27,ప్రభాతవార్త:



భారతదేశ తొలి ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ వర్ధంతిని మండలకేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాంనాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసఇ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ పురోగతికి నెహ్రు దూరదృష్టితో రూపొందించిన ప్రణాళికలు, ఆయన పాటించిన ప్రజాస్వామ్య విలువులు, శాంతి, విజ్ఞాన సాంకేతిక రంగాల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్య రాంసింగ్‌నాయక్, వీరన్న, కాంగ్రెస్ నాయకులు శంషాద్ బేగం, రాము, కుమార్, యాకుబ్‌పాషా, సాయన్న, ఐలయ్య, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట వ్యర్థాల దహనంతో పర్యావరణానికి ముప్పు

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్, కాచనపల్లిలో ఏఈవో అఖిల్, కొత్తగూడెంలో ఎఈవో తేజస్విల ఆధ్వర్యంలో సర్పంచ్ కొర్సా సుమలతతో కలసి రైతులకు వరి మిగులు అవశేషాల దహనం, పంటల వైవిధ్యీకరణ, నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో రైతులకు పంట అవశేషాలు కాల్చడం వలన కలిగే నష్టాలు, పంటల వైవిధ్యీకరణ, నానో యూరియా వాడకం వలన ఎరువుల ఖర్చు తగ్గడం, దిగుబడులు మెరుగుపడే అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. రైతులు శాస్త్రీయ, పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులు అనుసరించాలని సూచించారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి పంచాయతీ పరిధిలో బొడ్డుపల్లి వెంకటమ్మ(79)వడదెబ్బతో బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తీవ్ర ఎండ, ఉక్కపోతకు తాళలేక సోమవారం రాత్రి వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్న వెంకటమ్మను కుటుంబ సభ్యులు మంగళవారం అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృత్యువాత పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత**

మహబూబాబాద్ రూరల్,మే27,ప్రభాతవార్త:



రైతులకు అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీబాలాజీ అగర్వాల్, కళ్యాణ్ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసీడ్స్ ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ ఇన్వాయిస్‌లు, బిల్‌బుక్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే రైతులకు విత్తనాలు, ఎరువులు విక్రయించాలన్నారు. స్టాక్ బోర్డు, ధరల పట్టిక దుకాణంలో ప్రదర్శించాలని సూచించారు. ఈ తనిఖీలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆధునిక భారత రూపశిల్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రు

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



భారతదేశ తొలి ప్రధాని, ఆధునిక భారత రూపశిల్పి పండిట్ జవహర్‌లాల్ నెహ్రు వర్ధంతి సందర్భంగా జిల్లా కిసాన్ ప్రధాన కార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వర రావు నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి ప్రధానిగా నెహ్రు అనేక సంస్కరణలు తీసుకొచ్చి భారత దేశ అభివృద్ధికి నాంది పలికారని గుర్తుచేశారు. నెహ్రు హయాంలో దేశవ్యాప్తంగా అనేక ప్రథకాలు అమలు చేశారని, ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు పారిశ్రామిక సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. నెహ్రు చేసిన అభివృద్ధి పునాదులే నేడు దేశం ఆర్థికంగా ముందంజలో నిలువడానికి కారణమయ్యాయని పెద్దినేని కొనియాడారు.

## మహిళలకు ఫోక్సో యాక్టుపై అవగాహన

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మహిళలు ఫోక్సో యాక్టు-2013పై అవగాహన కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో బుదవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మిరామానంద్ మాట్లాడుతూ మహిళలు పని చేసే చోట ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చట్టాలపై, సమస్యలపై పని చేసే కమిటీల గురించి వివరించారు. సఖి సెంటర్ నుంచి లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ సఖి సెంటర్ అందిస్తున్న సేవలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, టోల్ ఫ్రీ నెంబర్ 181, చట్టాలపై వివరించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి సిడిపిఓ మధురిమ ,ఏ సిడిపిఓ జ్యోతి ఎపిఎం ఝాన్సీ మెప్మా డిఎంసి రేణుక, సఖి సెంటర్ నుంచి లీగల్ కౌన్సిలర్ శోభారాణి ,అంగన్వాడీ సూపర్వైజర్లు అరుణ, పారిజాతం, తిరుమల,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు మొక్కజొన్న పంటలను కాల్చవద్దు

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త



రైతులు మొక్కజొన్న పంటల అవశేషాలను కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి గాజు శ్యామ్ అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పంటల అవశేషాలను కాల్చడం వలన దూలి, పొగ, గాలి, కాలుష్యం, పెరుగుతుందన్నారు. మనుషులకు శ్వాస కోశ వ్యాదులు, సంభవించే అవకాశం ఉందన్నారు. వాతావరణ సమతౌల్యత దెబ్బతింటుందన్నారు. అవశేషాలను కాలనచడం వలన నేలలోని సూక్ష్మజీవులు పోషక పదార్థాలు నశించి నేల నిస్సారవంతం అవుతుందన్నారు. పంటల వ్యర్థాలను కాల్చడం పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో నిషేదించబడిందన్నారు. పంట వ్యర్థాలను కాల్చితే పర్యావరణ పరిరక్షణ క్రింద జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఏఈవో రాజేష్, హనుమంత్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను వేగవంతం చేయాలి

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని గిర్నిబావి, మందపల్లి గ్రామంలో ఉపాధిహామి పథకం పనులను పరిశృలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. వలసలు నివారించి ఉపాధి కూలీలుగా పనులు చేయాలన్నారు. పని ప్రదేశాలను పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, రవి, కూలీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త



వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్ అన్నారు. బుదవారం నర్సంపేట గ్రేన్ మార్కెట్, లక్నేపల్లి ఐకెపి సెంటర్‌లను సందర్శించి మొక్కజొన్న, వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నర్సంపేట రవీందర్ రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, అరుణ్ పాల్గొన్నారు.

# కొందరి తీరు పార్టీ ప్రతిష్టకు మచ్చ..?

**పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్న నేతలపై చర్యలు లేవా..?**

**మైనర్ బాలిక ఘటనలో అధికార పార్టీ నేత కుమారుడు..?**

**రాజకీయ ఒత్తిళ్లతో ఘటనను కప్పిపుచ్చుతున్నారని ప్రచారం**

**జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన తనయుడు తీరు**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే27:** జిల్లా అభివృద్ధి కోసం మంత్రి అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొస్తుంటే.. అధికార పార్టీ నేతలు కొందరు పార్టీ పరువును బజారున పడేస్తున్నారంటూ ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ప్రజా సేవ చేయాల్సిన నాయకులు.. అధికార అహంకారంతో చట్టాలను తుంగలో తొక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఓ బడా హస్తం నేత పేకాట వ్యవహారంలో పట్టుబడి అధికార పార్టీకి తీవ్ర అవమానం తీసుకొచ్చిన ఘటన ఇంకా ప్రజల మదిలో ఉండగానే తాజాగా అధికార పార్టీకి చెందిన ఓ మహిళా నేత తనయుడు మైనర్ బాలికను వంచించాడనే విషయం జిల్లాలో సంచలనంగా మారింది.ఈ ఘటనలో కాంగ్రెస్‌కు చెందిన ఓ యువనేత పేరు వినిపిస్తుండటంతో రాజకీయంగా కూడా భారీ చర్చకు దారి తీసింది. ప్రజా ప్రతినిధుల కుటుంబాలే ఇలాంటి ఆరోపణల్లో చిక్కుకోవడం జిల్లాలో కలకలం రేపుతోంది.బాధిత కుటుంబంపై ఒత్తిళ్లు..?ప్రభావశీల రాజకీయ కుటుంబానికి చెందిన యువనేతపై ఆరోపణలు రావడంతో.. బాధిత కుటుంబంపై తీవ్ర రాజకీయ ఒత్తిళ్లు తెస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేసు ముందుకు వెళ్లకుండా రాజీ చేసుకోండి” అంటూ మధ్యవర్తులు రంగంలోకి దిగినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. బాధిత కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండగా.. నిజంగా బాధితులకు న్యాయం జరుగుతుందా..? లేక రాజకీయ ప్రభావంతో కేసు మలుపు తిరుగుతుందా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే కేసు నమోదు, దర్యాప్తు విషయంలో పోలీసులు ఆచితూచి వ్యవహరిస్తున్నారని సమాచారం. కొందరు స్థానిక నేతలు, ప్రభావశీల వ్యక్తులు కలిసి కేసును సద్దుమణిగించే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.ఉన్నతాధికారుల ఆరాతో అధికార పార్టీకి తలనొప్పిగా మారిన ఈ వ్యవహారం పై అధికారికంగా ఇప్పటివరకు పోలీసు శాఖనుండి కానీ, శిశు సంక్షేమ శాఖ నుండి గాని ఎటువంటి ప్రకటన లేదు.విషయం బయటకు రావడంతో అధికార పార్టీకి ఇది పెద్ద తలనొప్పిగా మారిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి.జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మంచి పేరు తీసుకొస్తున్న నాయకత్వానికి.. కొందరు నేతల వ్యక్తిగత వ్యవహారాలు మచ్చ తెస్తున్నాయనే అభిప్రాయం ప్రజల నుండి బలంగా వ్యక్తమవుతోంది. మహిళల భద్రత, బాలికల రక్షణపై సభల్లో పెద్ద పెద్ద మాటలు చెప్పే నేతలు.. ఇలాంటి ఘటనలపై ఎందుకు మోనం వహిస్తున్నారనే ప్రశ్నలు అనేకం ఉన్నాయి. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెలుగులోకి రాలేదు. పలు రకాలుగా ప్రజలలో చక్కర్లు కొడుతున్న అనేక ప్రశ్నలకు సమాధానం లేదు.

# బాల్య వివాహాలకు చెక్

**జిల్లా కలెక్టర్**

**బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 27:** బాల్య వివాహాలను అరికట్టితేనే బాలికల భవిష్యత్తు సురక్షితమవుతుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగ స్వాములై ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి వివాహానికి ముందు వధూవరుల వయస్సు నిర్ధారణ తప్పనిసరిగా చేయాలని సూచించారు.మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో“బాల్య వివాహం – బతుకు ఆగం” నినాదంతో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు బాలికల చదువు, ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు జరగడం వల్ల ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సహకారం ఉంటే బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారిణి ఈ.పి. ప్రేమలత మాట్లాడుతూ వివాహాల నిర్వహణకు ముందు వయస్సు ధ్రువీకరణ పత్రాలు పరిశీలించడం అత్యంత కీలకమని అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ బాల్య వివాహ నిరోధక చట్టం–2006పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**బ్లైండ్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు**

**: కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే27:** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు“బ్లైండ్ స్పాట్స్”పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అనుమానిత ప్రాంతాలు, గోదాములు, దుకాణాలపై నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాపై సమాచారం ఉంటే ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 1908కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.డ్రగ్స్‌కు బానిసైన వారిని గుర్తించి ములుగు ఏరియా ఆసుపత్రిలోని డిఅడిక్షన్ కేంద్రంలో చికిత్స అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను“బ్లైండ్ స్పాట్స్”గా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, భద్రతా కంబాలు, వార్నింగ్ లైట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు సూచించారు.






# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే27:**





బుధవారం రాత్రి హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణం పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తరలించడం కోసం జిల్లాలో లారీలు, ఇతర వాహనాలతో పాటు ఇసుక సరఫరా చేసే ట్రాక్టర్లు ను సైత వినియోగించుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలసి పాల్గొన్నారు.

# పంట అవశేషాలకు నిప్పు. పర్యావరణానికి ముప్పు.

**ఆయిల్ ఫామ్ తోటల్లో మంటలు.**

**అప్రమత్తంగా ఉండాలని హార్టికల్చర్ జిల్లా అధికారి**

**డి.సంజీవ రావు శాఖ సూచన**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే27:** పంట అవశేషాలకు నిప్పు పెట్టడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి డి.సంజీవరావు తెలిపారు. వరి కొయ్యలు, మొక్కజొన్న చొప్పలను కాల్చి పూర్తిగా ఆర్పకుండా వదిలేయడంతో పక్కనే ఉన్న ఆయిల్ ఫామ్ తోటలు, డ్రిప్ పరికరాలు, మోటార్లు, గడ్డి వాములు మంటలకు ఆహుతవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 3,726 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని తెలిపారు. తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం వచ్చే ఈ పంటకు చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని చెప్పారు. అయితే అజాగ్రత్తగా పంట అవశేషాలు కాల్చడం వల్ల ఇప్పటికే పలుచోట్ల 20.35 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు దగ్ధమైనట్లు వెల్లడించారు.

**కాల్చితే నష్టాలే....** పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడం, నేలలోని పోషకాలు ఆవిరైపోవడం, వానపాములు, ఉపయోగకర బ్యాక్టీరియా నశించడం జరుగుతుందని తెలిపారు. గాలి కాలుష్యం పెరిగి దగ్గు, అస్తమా వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు.

**రైతులకు సూచనలు...**వ్యవసాయ అవశేషాలను కాల్చకుండా మల్చింగ్‌గా వినియోగించాలని సూచించారు. గడ్డిని భూమిలో కలిపి వేస్ట్ డీకం పోజర్‌తో ఎరువుగా మార్చుకోవచ్చన్నారు. వర్మీ కంపోస్ట్, పుట్టగొడుగుల సాగుకు కూడా అవశేషాలను వినియోగించవచ్చని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల చుట్టూ 6 నుంచి 8 అడుగుల దూరంలో నీటితో తడపాలని సూచించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.“మన భూమి – మన బాధ్యత” అన్న భావనతో ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# చెరుకూరు - ధర్మవరం రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

## బి ఆర్ యస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా





**ప్రభాత వార్త వాజేడు** వాజేడు మండలంలోని చెరుకూరు నుండి ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే విస్తరించి ప్రజలకు సురక్షిత రవాణా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చెరుకూరు విబీ163 రహదారిపై వాజేడు మండల తీళిళీ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాజేడు మండల బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, రైతు నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చెరుకూరు నుండి ధర్మవరం వరకు ఉన్న రహదారి చిన్న గా ఉండటంతో ప్రతిరోజూ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెరుకూరు - ధర్మవరం మార్గం అనేక గ్రామాలకు ప్రధాన రవాణా మార్గమని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవల కోసం ప్రయాణించే ప్రజలు ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. అయితే రహదారి దెబ్బతిన్న పరిస్థితిలో ఉండటంతో పాటు విస్తరణ లేకపోవడం వల్ల వాహనాలు ఎదురెదురుగా వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రజల సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వచ్చిందని బి ఆర్ యస్ నాయకులు తెలిపారు. రోడ్డు విస్తరణ వెంటనే చేపట్టాలని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని ప్రభుత్వం మేల్కొనాలని ప్రజలకు రక్షణ కల్పించాలని అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున



నినాదాలు చేశారు. ధర్నా కారణంగా చెరుకూరు నః 163 రహదారి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచి పోయాయి. కొంతసేపు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం రహదారిపై కూర్చొని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులు మరియు కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని ధర్నాను భగ్నం చేశారు. ఈ సందర్భంగా కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి చెరుకూరు నుండి ధర్మవరం వరకు రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన ఈ రహదారిపై ఇకనైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు సాంబమూర్తి చింతూరు, అయ్యవారిపేట సర్పంచులు మడకం బెనిని, తెల్లం సుమంజలి, మాజీ ఎంపీపీ గొంది స్వరూప, చింతూరు మాజీ సర్పంచ్ తెల్లం బుల్లేశ్వర రావు బి ఆర్ యస్ పార్టీ నాయకులు పాయం జానిక రమణ, బొల్లె సూర్యం, అల్లి సూరిబాబు, సొనప మహేష్, కొత్తగట్టు శ్రీను టిఆర్ఎస్ యూత్ మండల కార్యదర్శి బొల్లె ఆదినారాయణ, గార తిరపతి, లొట్టపిట్టల రాంబాబు, జజ్జరి సత్యనారాయణ, బీరేబోయిన అదినారాయణ, గార తిరుపతి, బొల్లే శేషు, మెట్టుపల్లి గోపాల్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

## డ్రగ్స్ వద్దు క్రీడలు ముదు నినాదంతో క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేసిన సినీ హీరో, సంజోష్ సీఐ శ్రీనివాస్



**ప్రభాతవార్త ఏటూరునాగారం, మే 27:** యువత క్రీడల్లో రాణించాలని సినీ హీరో, సంజోష్ ఫౌండేషన్ అధినేత సంజోష్ అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఏటూరు నాగారంలో నిర్వహించిన ఖిరామన్నగూడెం ప్రీమియర్ లీగ్ఖ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ముగిసింది. "డ్రగ్స్ వద్దు - క్రీడలు ముద్దు" అనే వినూత్న నినాదంతో ములుగు జిల్లాకు చెందిన ప్రముఖ సినీ హీరో, సంజోష్ ఫౌండేషన్ అధినేత సంజోష్ ఆధ్వర్యంలో ఈ టోర్నీ నిర్వహించారు. ఏజెన్సీ పరిధిలోని వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, మంగపేట మండలాల నుండి మొత్తం 8 అగ్రశ్రేణి జట్లు ఈ టోర్నమెంట్‌లో తలపడ్డాయి. లీగ్ దశ నుండి ఫైనల్ వరకు మ్యాచ్‌లు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగాయి. బుధవారం జరిగిన హోరాహోరీ ఫైనల్ పోరులో అద్భుత ప్రతిభ కనబరిచిన ఖివెంకటాపురం హంటర్స్ఖి జట్టు ఘన విజయం సాధించి టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది. రన్నరప్‌తో సరిపెట్టుకున్న మరో జట్టు గట్టి పోటీని ఇచ్చింది. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సినీ హీరో సంజోష్, స్థానిక సీఐ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి సాధించిన వెంకటాపురం హంటర్స్ జట్టుకు రూ.30వేల నగదుతో పాటు ట్రోఫీని, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు ద్వితీయ బహుమతి కింద రూ.15వేల నగదును అందజేసి అభినందించారు. ఈ నగదు బహుమతులను ̓సంజోష్ ఫౌండేషన్, ̓విస్సెన్ ఇన్ఫోటెక్ఖ సంస్థల ఆధ్వర్యంలో స్పాన్సర్ చేశాయి. ఈ సందర్భంగా హీరో సంజోష్ మాట్లాడుతూ.. నేటి యువత మాదకద్రవ్యాలు (డ్రగ్స్) వంటి అలవాట్లకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని హితవు పలికారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని, గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే ఈ టోర్నీ నిర్వహించినట్లు తెలిపారు. కాగా, ఈ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలను సంజోష్ ఫౌండేషన్ తరఫున గణేష్ మరియు వారి యువసేన టీమ్ ఎక్కడా చిన్న లోటు లేకుండా అత్యంత విజయవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ ముగింపు వేడుకల్లో స్థానిక క్రీడాభిమానులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అపరిచితుల్ని నమ్మకండి, మోసపోకండి

## మ్యాట్రిమోనియల్ సైట్లపై, పసర.ఎస్. ఐ. ఎస్.కే తాజుద్దీన్ హెచ్చరిక"



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లలో పరిచయమయ్యే అపరిచితుల్ని గుడ్డిగా నమ్మి మోసపోవద్దని, పసర సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.కే. తాజుద్దీన్ ప్రజలను హెచ్చరించారు. ఆకర్షణీయమైన ఫోటోలు, ఫేక్ ప్రొఫైల్స్‌తో యువతీయువకులను బుట్టలో వేసుకొని, పెళ్లి పేరుతో డబ్బులు కాజేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని, ఆయన తెలిపారు. ఉద్యోగం, ఆస్తి, విదేశాల్లో సెటిల్ అయినట్లు అబద్ధాలు చెప్పి, ఆ తర్వాత అత్యవసరం పేరుతో డబ్బులు అడుగుతున్నారని వివరించారు. "వ్యక్తిగత వివరాలు షేర్ చేస్తే ప్రమాదమే. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి లు ఎవరికీ చెప్పొద్దు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వారితో ఆర్థిక లావాదేవీలు జరపవద్దు" అని ఎస్. ఐ. స్పష్టం చేశారు. పెళ్లి సంబంధాలు చూసేటప్పుడు తొందరపడవద్దని, అవతలి వ్యక్తుల పూర్తి వివరాలు, కుటుంబ నేపథ్యం విచారించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద ప్రొఫైల్స్ కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ తరహా మోసాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని ఎస్.కే. తాజుద్దీన్ పిలుపునిచ్చారు.

# ఏటూరునాగారం వార్త

# ఎండ తీవ్రతకు గేదెల కాపరి బలి

## మధ్యాహ్నం ఇంటికి వచ్చి, సాయంత్రం విగత జీవిగా మారిన గేదెల కాపరి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** భానుడి భగభగలకు మరో నిండు ప్రాణం బలైంది. పసరకు చెందిన నలికుదురు సుబ్బారావు (67)సం" వడ దెబ్బతో మృతి చెందాడు. వృత్తిరీత్యా గేదెల కాపరిగా జీవనం సాగిస్తున్న సుబ్బారావు, మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు కన్ను మూశాడు. రోజూలాగే ఉదయమే గేదెలను తోలుకుని పొలాలకు వెళ్లిన సుబ్బారావు, మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఇంటికి చేరుకున్నాడు. "ఎండ మండిపోతుంది, తల పగిలిపోతుంది" అని కుటుంబ సభ్యులతో చెప్పి, "కాసేపు పడుకుంటా" అంటూ మంచం ఎక్కాడు. అయితే సాయంత్రం 6 గంటలైనా ఆయన లేవకపోవడంతో కుటుంబ సభ్యులు కంగారుపడి లేపేందుకు ప్రయత్నించారు. అప్పటికే సుబ్బారావు స్పృహ కోల్పోయి ఉండటంతో, చుట్టుపక్కల స్థానికులు వడదెబ్బ కారణంగా సాయంత్రం 6:30 గంటలకు మృతి చెందినట్లు గుర్తించారు. ఒక్కసారిగా విషాదం: ఉదయం బాగానే వెళ్లి, మధ్యాహ్నం తలనొప్పి అని వచ్చిన వ్యక్తి సాయంత్రానికి విగతజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. సుబ్బారావుకు భార్య, కుమారుడు ఉన్నారు. గేదెలను కాస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన మృతితో ఇంట పెను విషాదం నెలకొంది. ఎండల తీవ్రతకు బలి గత పది రోజుల నుంచి గా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పగటిపూట 45 డిగ్రీలు దాటడంతో వృద్ధులు పశువుల కాపరులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. సుబ్బారావు జీవన ఉపాధి కోసం ఎండలోనే పనిచేయాల్సి వచ్చింది. ఆ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది గ్రామ పెద్దలు స్థానిక నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

# పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గా మాటేటి నాగేశ్వరరావు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



చల్వాయి గ్రామ పరిధిలో ఉన్న, పిఎస్ఆర్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించిన మండల పద్మశాలి సంఘ సమావేశంలో మాటేటి నాగేశ్వర రావు ని నూతన మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిప్ప అశోక్, ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వేణుగోపాలస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు డిపి జనార్ధన్ సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా పొన్న నాగేశ్వరరావు, మండల సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఆముదాల కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా తుమ్మ విష్ణు, కోశాధికారిగా వలుపదాసు రవిశంకర్‌లను నూతన కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. నూతన అధ్యక్షులు మాటేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మండల పద్మశాలి కుటుంబాల సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేస్తానని, యువతకు అండగా నిలుస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల పద్మశాలి పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికుడి వెన్ను విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్



మే 27, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుడి వెన్ను విరుస్తున్నాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కార్మిక ఉద్యోగ చైతన్య మాసోత్సవం లో భాగంగా 30 పైగా సంఘాల తో హనుమకొండలో సమావేశం నిర్వహించారు. సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి అని అన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ లో అధికారులను మా కార్మికులు ఎన్ని దరఖాస్త్ లు ఇచ్చిన వారి సమస్యలు పరిష్కారం కాలేదు, కేంద్రం 29 చట్టాలు రద్దు చేసి 4 కోడ్ లు తెచ్చి కార్మికుడి వెన్ను విరిచింది అని విమర్శించారు. కేంద్రం కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది, కార్మికుల పని దినాలు, వేతనాలు, కనీస సౌకర్యాలు కల్పించడం లేదు, కార్మిక చైతన్య మాసోత్సవం లో భాగంగా కార్మికులను చైతన్యం చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్రాలు కార్మికుల పొట్టకొడుతున్నాయి, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసింది, ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదు, కార్మిక లోకానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది అని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పోరాడుతాం, కార్మిక లోకానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు, కార్మికుల కనీస వేతనాలు పెంచిన ఘనత కార్మిక పక్షపాతి కేసీఆర్ కే దక్కుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత వారికి దక్కాల్సిన బెనిఫిట్స్ అందడం లేదు, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది, కార్మిక పక్షాన జూన్ 1 న సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడుతాం అని అన్నారు. లక్షలాది మంది గిగ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, . వారు మేము గతంలో నిర్వహించిన కార్మిక మాసోత్సవాలకు హాజరై కార్మికులను చైతన్యం చేశారు ప్రొఫెసర్ నాగేశ్వరరావు కి అండగా ఉంటాం అని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు కన్వీనర్ నాయిని రవి, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు రాజారపు రాజు, సిరికొండ బిక్షపతి, ఎల్బిసిసి వర్కర్స్ యూనియన్ కాలువ సుదర్శన్, భాష బోయిన తిరుపతి, రమాచారి, నాయకులు ఎండి ఇస్మాయిల్, ఈసంపల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, జయరాం, సుధాకర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, రమ తదితర కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు

## ప్రారంభానికి ముందే క్రాక్

**ఆరు నెలలకే ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఉప్పల్ బ్రిడ్జి.**

.కమలాపూర్: ప్రభాతవార్త. కమలాపూర్:
కోట్లాది రూపాయల ప్రజాధనం, సంవత్సరాల నిరీక్షణ... చివరికి ఫలితం మాత్రం శూన్యం. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ వద్ద రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వాహనాల రాకపోకలు ప్రారంభమైన ఆరు నెలల్లోనే పగుళ్లు ఇస్తూ ప్రమాదకరంగా మారింది. ఎన్నో ఏళ్ల కల కాస్తా... కలవరంగానే మిగిలింది గత పదేళ్లుగా "ఎప్పుడు పూర్తవుతుందో" అని ప్రజలు కళ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూసిన ఈ బ్రిడ్జి ఇటీవలే వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. రైల్వే గేటు వద్ద గంటల తరబడి ట్రాఫిక్ కష్టాలు తీరాయని స్థానికులు సంబరపడ్డారు. కానీ ఆ ఆనందం ఆరు నెలలు కూడా నిలవలేదు. అసలు కారణం అధిక లోడ్ బొగ్గు లారీలే ఈ ఫ్లైఓవర్‌కు పట్టిన చీడ అధిక బరువుతో వెళ్తున్న బొగ్గు లారీలే. నిబంధనలకు విరుద్ధంగా అనుమతికి మించి వందల టన్నుల బొగ్గును నింపుకొని, అధిక వేగంతో లారీలు దూసుకెళ్తున్నాయి. దీంతో బ్రిడ్జి స్లాబ్‌లు, పిల్లర్ల జాయింట్ల వద్ద తీవ్రమైన పగుళ్లు ఏర్పడ్డాయి. కొన్నిచోట్ల కాంక్రీట్ ఊడిపోయి ఇనుప చువ్వలు కూడా బయటపడుతున్నాయి. శాశ్వత పరిష్కారంలో భాగంగా బ్రిడ్జికి ఇరువైపులా వెయిట్ బ్రిడ్జిలు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అనుమతికి మించిన బరువుతో వెళ్లే వాహనాలను అక్కడికక్కడే అరికట్టాలి. అంతేకాకుండా ఈ దుస్థితికి కారణమైన బాధ్యులను వదిలిపెట్టకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాసిరకం నిర్మాణం జరిగిందని తేలితే



సంబంధిత కాంట్రాక్టర్‌పైన, నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్‌తో లారీలు నడిపిన యజమానులపైన కఠినంగా క్రిమినల్ చర్యలు తీసుకొని, భారీ జరిమానాలు విధించాలి. ప్రజాధనంతో నిర్మించిన బ్రిడ్జిని, ప్రజల ప్రాణాలను కాపాడటానికి అధికారులు ఇప్పటికైనా ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. "ముందు జాగ్రత్తే శ్రేయస్కరం" ఒకవైపు ప్రభుత్వం అభివృద్ధి పేరుతో కోట్లు కుమ్మరిస్తూ, మరోవైపు నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహిస్తే ప్రజల సొమ్ము, ప్రాణాలు రెండూ గాలిలో కలిసిపోతాయి. మరో మోర్బీ ఘటన పునరావృతం కాకముందే అధికార యంత్రాంగం కళ్లు తెరవాలి. ఉప్పల్ ఫ్లైఓవర్‌ను కాపాడుకోవడం అంటే వందలాది మంది ప్రాణాలను కాపాడుకోవడమే అని గుర్తించాలి. జిల్లా కలెక్టర్, రైల్వే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని ఉప్పల్, కమలాపూర్ వాసులు హెచ్చరిస్తున్నారు

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

మే 27, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :



నేడు అనగా ది. 28 05 2026 న గురువారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైనా జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నెం, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్ మరియు వరంగల్ హనుమకొండ కాజీపేట మండల ప్రజలు డిపో అభివృద్ధి, బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను సూచనలను ఈ క్రింది నెంబర్ 89777 81103 కి ఫోన్ ద్వారా తెలియజేసి డిపో అభివృద్ధికి తోపడవలసిందిగా డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఒక ప్రకటన లో తెలియజేశారు

## సెలూన్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ,మే 27(ప్రభత వార్త):



మండల కేంద్రంలో నడికూడ గ్రామానికి చెందిన తూముల పరుశురాం నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ షాప్‌ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మాదన్నపేట పాఠశాలలో విరిసిన రంగుల శోభ..

.కమలాపూర్: ప్రభాతవార్త.
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు నేడు కొత్త శోభతో కళకళలాడుతున్నాయి. దీనికి కారణం ఆ ఊరి దాత గంగు ప్రభాకర్ రావు చూపిన మానవత్వమే. వెలిసిపోయిన గోడలతో నిరుత్సాహంగా కనిపిస్తున్న తరగతి గదులను చూసి చలించిపోయిన ప్రభాకర్ రావు, "బడి అంటే పిల్లలకు రెండో ఇల్లు. ఆ ఇల్లు అందంగా ఉంటేనే వారు సంతోషంగా చదువుతారు" అనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో రెండు పాఠశాలలకు ఆకర్షణీయమైన రంగులు వేయించారు. నేడు చక్కని రంగులు, గోడలపై విద్యాస్ఫూర్తిని నింపే బొమ్మలతో పాఠశాలల రూపురేఖలే పూర్తిగా మారిపోయి, విద్యార్థుల ముఖాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ప్రభాకర్ రావు సేవలు ఇవాళ్టితో మొదలైనవి కావు. గతంలోనే ఆయన ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువ చేసే టేకు ఫర్నిచర్‌ను అందజేయడంతో పాటు, రెండు లక్షల రూపాయలతో సకల సౌకర్యాలతో కూడిన వేదికను నిర్మించి ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలనే గొప్ప ఆలోచనతో 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులతో ఒక విద్యా వాలంటీర్‌ను కూడా నియమించారు. అంతేకాకుండా చదువుల్లో, ఆటల్లో ప్రతిభ కనబరిచే చిన్నారులను అనేక సందర్భాల్లో నగదు బహుమతులతో ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. "ప్రభాకర్ రావు లాంటి దాతలు సమాజానికి ఆదర్శప్రాయులు. ఆయన చలువ వల్లే మా ప్రభుత్వ బడి పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు అందుతున్నాయి" అని గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమ్మగాని రాంబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న సైతం మాట్లాడుతూ, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత ఖర్చుతో పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ప్రభాకర్ రావు సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో మరెందరో దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న గంగు ప్రభాకర్ రావుపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు

## హనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత జాబ్ మేళా శిబిరం

రాయపర్తి ప్రభాతవార్త మే 27
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ యశస్విని రెడ్డి ఆలోచన మేరకు హెచ్ఆర్జెఆర్ హనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. తేదీ 29 ఐదో నెల 2026 శుక్రవారం రోజున శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపంలో అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత జాబ్ మేళా శిక్షణ శిబిరం ప్రారంభించబడుతుంది. కార్యక్రమంలో, పేరున్న పెద్ద పెద్ద కంపెనీలు పాల్గొంటున్నాయి. అందులో డాక్టర్ రెడ్డీస్, హేటరో, ఎల్ అండ్ టీ, శ్రీరామ్, జీనియస్, ముత్తూట్ ఫిన్ కార్ప్, రామ్ హోండా, మెడ్ ప్లస్, ఎయిర్టెల్, టాటా, జస్ట్ డయల్, తదితర సంస్థలు పాలకుర్తి నియోజకవర్గం లోని టెన్త్ ఇంటర్ డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లమా, కంప్యూటర్ మీద అనుభవం ఉన్న యువతి యువకులు జాబ్ మేళాలో పాల్గొని వారి యొక్క అవకాశాలను అందిపుచ్చుకోవాలని అనుమాల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ నిత్యం పేద ప్రజల కోసం నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ యువతను సరైన మార్గంలో నడిపించేందుకు ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమాన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలియజేశారు. గవర్నమెంట్ పథకాలే కాకుండా వీరి యొక్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోనే మంచి పాలన అందిస్తున్న ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకున్న పాలకుర్తి లేడీ సింగం హనుమాన్ల యశస్విని రెడ్డి. ఆధ్వర్యంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. .

# మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి మే27 ప్రభాతవార్త

పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షి తమైన వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యతని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహిళలు వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ జిల్లా పరిషత్ లో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కార చట్టం(పోష్ యాక్ట్2013)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు తమ రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంచుకోవాలని, పిల్లలకు చిన్నప్పటి నుంచే లింగ సమానత్వం, పరస్పర గౌరవం నేర్పించాలని అన్నారు. షీ టీం ప్రతినిధి సుజాత మాట్లాడుతూ మహిళలపై ఎక్కడైనా వేధింపులు




జరిగినట్లయితే షీ టీం యొక్క నెంబర్ 8712685142 ను సంప్రదించాలని సూచించారు. అనంతరం షి బాక్స్ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో ఫిర్యాదులు ఎలా నమోదు చేయాలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సంక్షేమ అధికారి మాట్లాడుతూ మహిళలకు సురక్షి తమైన పని వాతావరణం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో పోష్ చట్టాన్ని అమలు చేసిందని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల ఏర్పాటు జరుగుతోందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు జిల్లా స్థాయి కార్యాలయాల్లో 59, మండల, గ్రామస్థాయి కార్యాలయాల్లో 59, ప్రైవేట్ సంస్థల్లో 26 కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డీఎల్ఎస్ఏ అడ్వకేట్ సురేష్ మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపుల కేసుల్లో గోప్యత పాటిస్తూ విచారణ చేపట్టాలని, ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఉండాలని వివరించారు. కమిటీలు ఏర్పాటు చేయని సంస్థలకు జరిమానాలు విధించే నిబంధనలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోష్ చట్టానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరణ చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి శ్రీ, డీఎంహెచ్ఓ సాంబశివరావు, డిబిసిడిఓ పుష్పలత, డీఆర్డీఏ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




# సబ్సిడీ పై జీలుగ విత్తనాలు



గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండల పరిధిలో ఈ వానకాలం 2026 సీజన్‌కు గాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయడానికి 50!! సబ్సిడీపై జీలుగ (పచ్చిరొట్ట) విత్తనాలు ఎఫ్ ఎస్ సి ఎస్ ఊకల్ వద్ద అందుబాటులో వున్నాయి. రూ. 15.83 లక్షల సబ్సిడీ విలువగల మొత్తం 100.20 క్వింటాళ్ల 30 కిలోల బరువుగల 334 బ్యాగుల జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. ఒక బ్యాగ్ జీలుగ విత్తనాల ధర రూ. 2,452.50 గా నిర్ణయించబడింది. జీలుగ సాగు వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలు:1. ఎకరాకు 25-30 కిలోల స్వచ్ఛమైన నత్రజని లభించి, ప్రధాన పంటలో యూరియా వాడకం 2530!! తగ్గుతుంది. 2. ఎకరాకు 8-10 టన్నుల పచ్చిరొట్ట భూమిలో చేరి నేల సారం, సూక్ష్మపోషకాలు పెరుగుతాయి. 3. జీలుగ కుళ్ళేటప్పుడు విడుదలయ్యే ఆమ్లాలు చౌడు నేలల ఉదజని సూచిక ను సమతుల్యం చేస్తాయి. 4. గట్టి నేలలు మెత్తగా మారి నీటిని పట్టి ఉంచే సామర్థ్యం, వేర్లకు గాలి ప్రసరణ పెరుగుతుంది. 5. వానపాములు, మిత్ర బ్యాక్టీరియా వృద్ధి చెందుతాయి కలుపు మొక్కలు మొలవకుండా అణచివేయబడతాయి. అర్హులైన రైతులు తమ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు తో తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఆన్‌లైన్ పర్మిట్ పొంది ఊకల్ సొసైటీ వద్ద డబ్బులు చెల్లించి జీలుగ విత్తన బ్యాగులు పొందవలసి ఉంటుంది. మొత్తం 334 బ్యాగులకు గాను ఎస్సీ రైతులకు 52 బ్యాగులు, ఎస్టీ రైతులకు 31 బ్యాగులను కేటాయించడం జరిగింది. మిగిలిన విత్తనాలను చిన్న, సన్న కారు, మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ పంపిణీ చేయడం జరుగుతుంది. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఈ సబ్సిడీ జీలుగ విత్తనాల పంపిణీకి జూన్ 30, 2026 చివరి తేదీగా నిర్ణయించబడనందున, రైతులు సకాలంలో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీ హరి ప్రసాద్ బాబు తెలిపారు.

# వడదెబ్బ కారణంగా ఇద్దరు మృతి

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో భగ్గుమంటున్న భానుడు

వరంగల్ క్రైం మే 27 ప్రభాతవార్త.



ఎండ వేడి తట్టుకోలేక పశుపక్షాది మనుషులు విలవిల లాడిపోతున్నారు. వడదెబ్బ తట్టుకోలేక చిన్న పెద్ద తేడా లేకుండా వయసుతో సంబంధం లేకుండా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎండ వేడి తట్టుకోలేక సుమారు రెండు పదులకు మరణాలు చేరుకున్నాయి. ఇటీవల ఖిలా వరంగల్ మండలం 43 వ డివిజన్ మామునూరు గ్రామం జాన్సీ నగర్ కు చెందిన కొంగ ప్రదీప్35 అనే యువకుడు వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. వరంగల్ మండలం 11వ డివిజన్ కు చెందిన ఎదురే పుల్లయ్య 70 సంవత్సరాలు వడదెబ్బతో మృతి చెందారు. ఈమధ్య 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయి. వడదెబ్బకు గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. వృత్తిరీత్యా తిరుగుతున్న యువత ఇంటి వద్ద ఉన్న పెద్ద మనుషుల సైతం వడగాలుల నుండి కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వేసవి వేల ప్రయాణాలు చేసే వారు వాయిదా వేసుకోవడం మంచిదని తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఎండల నుండి సుమారు రోజుకు మూడు నుంచి నాలుగు లీటర్ల నీటిని తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు ఉంటున్న వేళ అవగాహన పెంచుకొని నడుచుకోవాలని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సామాజికవేత్తలు ప్రజా సంఘాల నాయకులు సూచిస్తున్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటాం

నరసింహుల పేట మే 27 ప్రభాతవార్త



ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని హెల్పింగ్ టీం సభ్యులు అన్నారు బుధవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బి వెంకన్న మృతి చెందడంతో వారి కుటుంబాన్ని హెల్పింగ్ టీం ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర వస్తువులను అందించి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజు నాగార్జున్ నవీన్ రెడ్డి ఎలేందర్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## కాటారం ఆర్డీఓ రవీందర్

కాటారం, మే 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాటారం ఆర్డీఓ రవీందర్ ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని శ్రీ రుద్ర జిన్నింగ్ మిల్లు, మీనాక్షి జిన్నింగ్ మిల్లులను అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ రుద్ర జిన్నింగ్ మిల్లులో ఇప్పటివరకు 15,000 బస్తాల (దాదాపు 6,000 క్వింటాళ్లు) ధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు ఆర్డీఓకు వివరించారు. మిల్లు వద్ద ప్రస్తుతం మరో 30 లారీల ధాన్యం అన్‌లోడింగ్‌కు సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే, ప్రస్తుతం రెండు బ్యాచ్‌లుగా కేవలం 28 మంది హమాలీలు మాత్రమే పని చేస్తుండటంతో అన్‌లోడింగ్ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆర్డీఓ గుర్తించారు. హమాలీల కొరతపై స్పందించిన ఆయన, తక్షణమే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్నవారికే కాకుండా, గురువారం నేటి నుండి మరో 20 మంది అదనపు హమాలీలను అన్‌లోడింగ్ పనుల్లోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం, మీనాక్షి జిన్నింగ్ మిల్లును కూడా ఆర్డీఓ సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్‌లోడింగ్ పనులను పరిశీలించి, ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని పీఏసీఎస్ సీఈఓ ఎడ్ల సతీష్‌ను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని త్వరితగతిన మిల్లుల్లో అన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. తనిఖీ కార్యక్రమంలో ఆర్డీఓతో పాటు పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మేనేజర్, పీఏసీఎస్ సీఈఓ సతీష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా కల్పించుటకు ఇంటింటి సర్వే

## గీసుగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దాడి శివ

**గీసుకొండ మే 27: ప్రభాతవార్త.** ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కోసం ఇంటింటి సర్వేనిర్వహించాలని మంత్రివర్గ ఉప సంఘం సంబంధిత అధికారులను ఆదేశించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని వెల్లడించింది. సచివాలయంలో మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన క్యాబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. సమావేశంలో కమిటీ సభ్యులైన మంత్రులు ఎన్. ఉత్తమ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకంతోపాటు జూన్ 2 నుంచి 12 వరకు రాష్ట్ర స్థాయిలో చేపట్టనున్న ఖిప్రజా పాలనప్రగతి ప్రణాళికఖి ముగింపు కార్యక్రమంపై సబ్ కమి టీ చర్చించింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రతను కల్పించడమే ధ్యేయంగా ప్రభు త్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపింది. ఇందుకోసం రాష్ట్రవ్యా ప్తంగా సమగ్ర గృహస్థాయి డేటాను సేకరించాలని ఆదేశించింది. ఒకవేళ ఎవరైనామిగిలిపోతే.. అలాంటి వారి కోసం ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని సూచించింది. పథకం ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించింది. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ప్రత్యేక లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించాలని సూచించింది. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ఖిప్రజా పాలనప్రగతి ప్రణాళికఖి కార్యక్రమం విజయవంతం కావడంతో జూన్ 2 నుంచి 12 వరకు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఇప్పటివరకు నిర్వహించిన ఖిప్రజా పాలనప్రగతి ప్రణాళికఖి కార్యక్రమ ప్రగతిని కమిటీ సమీక్షి ంచింది. జూన్ 2 నుంచి 12 వరకు పర్యావరణ వారోత్సవం, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రచారం, మహిళాశిశుసంరక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహక కార్యక్రమాలతోపాటు పట్టణాభివృద్ధి, హరిత ఇంధన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని సూచించింది. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించింది.

# జిల్లాలో ఘనంగా మహిళాభద్రత-రక్షణ వారోత్సవాలు

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
మహిళా భద్రత, రక్షణవారోత్సవాలలో భాగంగా బుధవారం లైంగిక, వేధింపుల నిరోధకచట్టం–2013 మీద కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మహిళా ఉద్యోగులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, అదనపుకలెక్టర్ బెన్‌షాలోం ప్రారంభించారు. ముందుగా ఈ చట్టంలో ఉన్న ప్రతీఅంశాన్ని, ఇంటర్నల్ కమిటీ అవశ్యకతను స్వయంగా కలెక్టర్ సవివరంగా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పనిప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం, 2013 అనేది మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపులనుంచి రక్షణ కలిగించటానికి ఏర్పడ్డ చట్టమని, దీనిపైన మహిళా ఉద్యోగులు తప్పనిసరిగా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి, మహిళల భద్రత, గౌరవం, స్వేచ్ఛ చాలా కీలకమని తెలిపారు. మహిళలు భయభ్రాంతులు లేకుండా జీవించే వాతావరణం కల్పించడం ప్రతీఒక్కరి బాధ్యత అన్నారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామస్థాయి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

**- ఉపాధిహామీ కింద ఎక్కువమంది కూలీలకు పనికల్పించాలి..:**
వివిధ అంశాల్లోఉన్న లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఉపాధిహామీ కూలీలు, షెల్ఫ్‌ఆఫ్ వర్క్స్, పెండింగ్‌లో ఉన్న నిర్మాణలు చేయూత పెన్షన్లు తదితర అంశాలమీద పీడీ డీఆర్‌డీఏ, జడ్పీ సీఈఓలతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ముందుగా ప్రతీమండల వారీగా ఎంతమందికి కూలీలకి పని కల్పించారు, ఏపి వనులను చేపట్టారని ఎంపీడీఓలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నమండలంలో కనీసం 5వేలమందికి తక్కువ కాకుండ పెద్ద మండలలో 7వేల మందికూలీలకు పనికల్పిస్తూ అందుకు కావలిసిన పనులను కూడా అందుబాటులో పెట్టుకోవాలని ఎంపీడీఓ లకి సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ, డీఈ, ఏఈలు, ఎంపీడీఓ, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

**- ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం కావాలి..:**
ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్లో ఓటరు జాబితా ఎస్ఐఆర్ అంశంపై జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అదనపు కలెక్టర్ బెన్‌షాలోం, ఆర్డీవో, తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన మ్యాపింగ్ వివరాలను కలెక్టర్ మండలాలవారీగా అడిగితెలుసుకొని పలుసూచనలు చేశారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ గోపీరాం, అన్నిమండలాల తహసిల్దార్లు, చేర్యాల, ధర్మసాగర్, సిద్దిపేట తహసిల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

### - చివరి గింజవరకు కొనుగోలు చేసే బాధ్యత మాది

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

*రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త :*
మహిళలను ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధిచేయాలి, మహిళా సంఘాలను బలోపేతంచేయాలనే సీఎం రేవంత్‌రెడ్డి మహిళాసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియంశ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో జిల్లా మహిళాసమాఖ్య, మండల మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో 3కోట్ల రూపాయలతో ఒకమెగావాట్ సోలార్ పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళాసంఘాల సభ్యులకు అనేకప్రోత్సాహకాలు ఇస్తూ వారికిఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు వాళ్లే పదిమందికి ఉపాధి కల్పించేదిశగా ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. జనగామ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఒకవినూత్న కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ వర్షాకాలం నుండే జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. రైతులపక్షాన నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. 3,4రోజులలో ధాన్యం కొనుగోలును పూర్తిచేసి యుద్ధ ప్రాతిపతికన ధాన్యంమిల్లులకు తరలించాలని కలెక్టర్‌కి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, డిఆర్‌డివో పీడీ నూరోద్దీన్, స్థానిక సర్పంచ్ చైతన్యరాజు, మండలసమాఖ్య అధ్యక్షురాలు వసంత, విద్యుత్ శాఖ అధికారులు, మెప్మాఅధికారులు, మహిళా సంఘాలసభ్యులు, ఇతర అధికారులు, వివిధగ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.






## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు ఎంపికైన గిరిజన విద్యార్థి

*తరిగొప్పుల, మే 27 ప్రభాతవార్త :*
తరిగొప్పుల మండలపరిధిలోని బొత్తలపర్రె గ్రామానికి చెందిన ముడావత్ ఇందు అనే విద్యార్థిని బిఏఎస్ స్కీమ్ ద్వారా ఎస్టి మహిళా జనరల్‌సీటుకు ఎంపికై స్టేషన్‌ఘనపూర్ లోని సెయింట్ థామస్ హైస్కూల్ శివునిపల్లిలో ఐదవతరగతిలో ప్రవేశం పొందింది. ఈ పథకంద్వారా ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రంలోని ప్రముఖ ప్రైవేట్ లేదా కార్పొరేట్ పాఠశాలల్లో



నాణ్యమైన విద్యఅందుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో 5తరగతికి, రెసిడెన్షియల్/హాస్టల్ వసతితో ట్యూషన్‌ఫీజు, హాస్టల్‌ఫీజు, భోజనవసతి, పాఠ్యపుస్తకాలు యూనిఫాం ఖర్చులను ప్రభుత్వమే నేరుగా సదరు పాఠశాలలకు చెల్లిస్తుంది. ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ద్వారా తన కూతురు ఎంపికైనందుకుగాను విద్యార్థిని తల్లిదండ్రులు ముడావత్ రాజ్‌కుమార్ పావని సంతోషాన్ని వ్యక్తంచేశారు.




## పంట అవశేషాలను కాల్చవద్దు

### - పర్యావరణాన్ని కాపాడండి

### - జిలాన వ్యవసాయ అధికారిణి అంబికా సోనీ

*జనగామ టౌన్, మే 27 ప్రభాతవార్త :*
జిల్లాలో రైతులు పంటకోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే పంటఅవశేషాలు, ముఖ్యంగా వరిగడ్డి, ఇతర పంట అవశేషాలను దహనం చేయకుండా ప్రత్యామ్నాయ శాస్త్రీయ విధానాలను అనుసరించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి అంబికాసోనీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంటఅవశేషాల దహనంవల్ల పర్యావరణం, నేలఆరోగ్యం, ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రతికూల ప్రభావాలు పడతాయన్నారు. పంటఅవశేషాలను కాల్చడంవల్ల గాలికాలుష్యం పెరిగి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్‌తో పాటు ఇతర హానికర వాయువులు విడుదలవుతాయని తెలిపారు. దీనివల్ల ప్రజలకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కంటిమంటలు, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే పొగ రహదారులపై వ్యాపించడంవల్ల దృశ్యమానత తగ్గి రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా పంట అవశేషాల దహనంవల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ముఖ్య పోషకాలు నష్టపోతాయని, నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గిపోతుందన్నారు. దీనిప్రభావం భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రతికూలంగా పడే అవకాశం ఉందన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని భూమిలో కలపడం, కంపోస్ట్ తయారీ, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం, వ్యవసాయ యంత్రాల సహాయంతో అవశేషాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, పంట అవశేషాలను దహనం చేయకుండా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి సుస్థిర వ్యవసాయాభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కలెక్టర్

*రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త :*
ధాన్యంబస్తాల లోడింగ్‌ను వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. బుధవారం మండలంలోని వెల్ది, జఫర్‌గూడెం గ్రామాలపరిధిలో గల ఐకేపీ ధాన్యంకొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కొనుగోళ్ల నిర్వహణ తీరు, ధాన్యం రవాణా, నమోదు ప్రక్రియలు, కాంటా వివరాలను కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంనిల్వలు ఆలస్యంకాకుండా అత్యంత ప్రాధాన్యతతో అన్‌లోడింగ్, రవాణా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీల సంఖ్య, అందుబాటులో ఉన్న హమాలీలు ఎంతమంది అనే వివరాలు తెలుసుకొని, అవసరమైతే అదనపు హమాలీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా రెండులారీల ద్వారా తక్షణమే లోడింగ్‌చేయాలని తహసీల్దార్‌కు సూచించారు. ఓపీఎంఎస్ నమోదు ఎన్నిపూర్తయ్యాయో పర్యవేక్షించి, రైతుల వివరాలు వెంటనే నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులకోసం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 18004256605లో సంప్రదించాలని రైతులకు సూచించారు.



# సమ్మర్ క్రికెట్ క్యాంప్ సందర్శించిన క్రికెట్ అసోసియేషన్

**-నర్సంపేటలో రెగ్యులర్ కోచింగ్‌కి సానుకులత కార్యదర్శి శ్రీనివాస్**

నర్సంపేట,మే 27,ప్రభాతవార్త



సమ్మర్ క్రికెట్ క్యాంప్‌ను క్రికెట్ అసోసియేషన్,నర్సంపేటలో రెగ్యులర్ కోచింగ్‌కి సానుకులత కార్యదర్శి శ్రీనివాస్‌సందర్శించారు .హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో,ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేటలోని గీతాంజలి ప్రైమరీ పాఠశాల క్రీడా మైదానంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఈరోజు వరంగల్ ఉమ్మడి జిల్లాల క్రికెట్ కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ సందర్శించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ సమ్మర్ క్రికెట్ క్యాంపులో కోచ్ వద్ద మెలుకవలతో పాటు మంచి క్రమశిక్షణతో అలవర్చుకోవడం ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అందుకు ఉదాహరణ ధోనీ అని తెలిపారు.నర్సంపేట డివిజన్ క్రికెట్ కార్యదర్శి డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట సమ్మర్ క్యాంప్ వచ్చిన అనూహ్య స్పందనకి అనుగుణంగా ఈ ఏడాది నుండి రెగ్యులర్ క్రికెట్ క్యాంప్ అవకాశాన్ని కల్పించాలి అని కార్యదర్శి కోరగా వెంటనే స్పందించి కార్యదర్శి సానుకూలత ప్రకటించారు.అనంతరం క్రీడాకారాలు న్యూట్రిషన్ ఫుడ్ లో బాగంగా అరటి పళ్ళు,కోడి గుడ్లు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు అభినవ వినయ్,క్యాంప్ కోచ్ నరేందర్,మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట,మే 27,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో అంబేద్కర్ సెంటర్ వద్ద గల హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా (ర.అ) ఉర్సు 2026 నిర్వహించబోతున్నారు అని దర్గా కమిటీ సభ్యులు తెలపారు.ఉర్సులో భాగంగా 28మే2026 (గురువారం) సందల్(గంధం) కార్యక్రమం నిర్వహించబడును.రాత్రి 7:30 గంటలకు సందల్(గంధం) జామా మస్జిద్ నర్సంపేట నుండి ప్రారంభం అయి రాత్రి 11 గంటలకు దర్గా చేరును.ఫాతిహా కార్యక్రమం నిర్వహించి సందల్ ముగించబడును.29మే2026 (శుక్రవారం) రోజున ఉర్సు కార్యక్రమం నిర్వహించబడును.దర్గా వద్ద రాత్రి 7:30 ఫాతిహా ఖానీ కార్యక్రమం నిర్వహించబడును.రాత్రి 8:00 అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.రాత్రి 8:30 బయాన్ కార్యక్రమం నిర్వహించబడును.రాత్రి 9:00 ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించబడును. ఖంధిల్ రాత్రి 8:00 గంటలకు జామా మస్జిద్ నర్సంపేట వద్ద ప్రారంభం అయి రాత్రి 11:00లకు దర్గా చేరును.ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కమిటీ బాధ్యలు తెలపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో దర్గా గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, ముర్షద్, హాజీ పాషా,అధ్యక్షులు మహమ్మద్ అహ్మద్, రబ్బానీ, వజీర్, జలీల్,రషీద్,యాకూబ్,అఖిల్ ,తాజ్,జాహిద్,సమీర్,సోను,మీర్జా మసూద్ అలీ బేగ్,ఖాదర్,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

చెన్నారావుపేట,మే 27,ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు బుధవారం పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన ఎట్లా స్వప్న కొనకటి లక్ష్మిలు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు.కాగా ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వారి పేర ఒకరికి రూ.28000, రూ.2018 వేలు చెక్కు మంజూరు అయింది. అట్టి చెక్కులను గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చాపల మధుకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుకూస సాయి బాబా,ఉప్పుల దేవేందర్,కుస కుమారస్వామి,ఎట్లా అశోక్, అనుముల సుకన్య, పెంతల స్వప్న, అయినాపురం పుష్పమ్మ, పాల్గొన్నారు.




## తాటివనాన్ని కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త



తాటివనాన్ని అకారణంగా కాల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని లింగగిరి గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్, అమీనాబాద్ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. గ్రామ పరిధిలో ఉన్న తాటివనంలోని సుమారు 20 చెట్లు అగ్నికి కాలిబూడిదయ్యాయన్నారు. గ్రామానికి చెందిన కడగండ్ల పెద్ద యాకయ్య అనే వ్యక్తి ఇందుకు కారణమన్నారు. తాడిచెట్లు కాలిపోవడంతో తమ ఉపాధిని కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై సంబంధిత అధికారులు పోలీసులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బూరుగు శ్రీనివాస్, చిన్నవెంకన్న, డైరెక్టర్లు గంగారపు వెంకటనర్సు, అంబాల కుమారస్వామి, తొట్ల నవీన్, సప్పిడి సాగర్, గట్టు వెంకటేష్, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త




ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. గ్రామ పరిధిలోని గంగిరెడ్డుల కాలనీ, నెంబర్ వన్ కాలనీలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేటుకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసే కంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. మన ఊరు మన బడిలాగా పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతిభావంతులైన ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అలాగే నిరుపేద పిల్లల కోసం ఉచితంగా ఆటో సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం ఎంఈవో పాపమ్మ, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేముల కిషోర్, పోలెపల్లి రవి, రజిని, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, ఇండ్ల సూరయ్య, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నెక్కొండ, మే 27, ప్రభాతవార్త



మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సమ్మెట రామచంద్రు మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యూనల్ మెంబర్ గటిక అజయ్‌కుమార్ పరామర్శించారు. వారితో పాటు మండల నాయకులు బొల్లెబోయిన వీరస్వామి, గ్రామ సర్పంచ్ పున్నం రంగారెడ్డి, మాజీ సర్పంచ్ వీరు, ధర్మారెడ్డి, వీరస్వామి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ గ్రామాన్ని సందర్శించిన యూనియన్‌బ్యాంక్ అధికారులు

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా వారిచే నూతనంగా ప్రారంభించనున్న యూనియన్ బ్యాంకు కోసం అనువైన భవనాలను ఎల్‌డీఎం హవెలి రాజు, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా రిజినల్ కార్యాలయం వరంగల్ నుండి వచ్చిన విజయ్ కుమార్,కిరణ్ కుమార్‌లతో కలిసి బుధవారం పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న భవనం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో అమీనాబాద్ గ్రామంలో యూనియన్ బ్యాంకు నూతన శాఖ ఏర్పాటు చేయబోతున్నామని, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో నూతన శాఖ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివిధ గ్రామాల ప్రజలంతా యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా వారు అందించే సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ గ్రామ సర్పంచ్ ధార రంజిత్,ఉప సర్పంచ్ బండి హరీష్ మాజీ సర్పంచులు సిద్దన రమేష్,తప్పేట రమేష్,వార్డు సభ్యులు దయ్యాల రాజు మురహరి రఘు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక చైతన్యం కలిగి ఉండాలి

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

మహిళలు పొదుపులను పెంపొందించుకొని ఆర్థిక చైతన్యం సాధించాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నాగమణి అన్నారు. బుధవారం ఆశాజ్యోతి మండల సమైక్యలో 17వార్షిక మహాసభ 2025-26వ సంవత్సర నివేదికను మండల సమాఖ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికమైన పరిపూర్ణతను సాధించాలని అలాగే జీవనోపాధి రంగాలను అభివృద్ధిని పెంచుకోవాలన్నారు. మహిళలు బ్యాంకు లింకేజీ రుణాలను తీసుకొని అత్యధికంగా అభివృద్ధి రంగాల్లోకి ఖర్చు పెట్టాలని పచ్చట్ల తయారీ. అలాగే చిరు వ్యాపారాలు చేసుకోవాలని వారి ఆర్థిక స్థాయిని పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిలక్, మండల అభివృద్ధి అధికారి శివ సార్.. ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మండల సమైక్య ప్రతినిధులు, అధ్యక్షు కార్యదర్శి, కోశాధికారి గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు, ఎంఎస్సీ అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీకే-5 ఇంక్లైన్ గనిలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా**

భూపాలపల్లి, మే 27, ప్రభాతవార్త



కేటీకే–5 ఇంక్లైన్ గనిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా డిమాండ్ చేశారు. కేటీకే 5 ఇంక్లైన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆధ్వర్యంలో గని మేనేజర్ కు మెమో రాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ భాష మాట్లాడుతూ.. గత వారం రోజులుగా ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడంతో గని కార్మికులు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేసవి తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో కార్మికులకు శుద్ధమైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన విషయమన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి ఆర్వో ప్లాంట్‌ను మరమ్మతు చేసి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే వన్ సీమ్ మ్యాన్ రైడింగ్ ఎక్స్టెన్షన్ పనులు నిలిచిపోవడంతో కార్మికులు దూరప్రాంతాలకు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కార్మికుల శారీరక శ్రమ పెరిగి, పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. మ్యాన్ రైడింగ్ ఎక్స్టెన్షన్ పనులను యాజమాన్యం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక గనిలో యాష్ బ్రిక్స్ మరియు బ్రాటిస్ట్ క్లాత్ కొరత కారణంగా వెంటిలేషన్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గనిలో సరైన గాలి ప్రసరణ లేకపోతే కార్మికుల ఆరోగ్య భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున అవసరమైన సామగ్రిని తక్షణమే అందుబాటులో ఉంచి గనిలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో బ్రాంచ్ ఆర్గనైజెసెక్రటరీ గోవిందుల తిరుపతి, టెక్నీషియన్ స్టాఫ్ ఇంచార్జి రవి కుమార్, పిట్ సెక్రటరీ రాజేందర్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ నారాయణ మూర్తి, అసెస్టెంట్ పిట్ సెక్రటరీలు నల్ల సత్తి, కుమార్, నాగేంద్ర బాబు, షిఫ్ట్ ఇంచార్జి ప్రవీణ్, అస్టెంట్ షిఫ్ట్ ఇంచార్జి నరేష్, టెంపుల్ కమిటీ చైర్మన్ రాయమల్లు, చుక్కన్న, సమ్మిరెడ్డి, రాంచందర్, సుధాకర్, రాజు, గౌతమ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, మే 27, ప్రభాతవార్త



భూపాలపల్లి రూరల్ మండలంలోని ఎస్.ఎం కొత్తపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కలసి పరిశీలించారు. మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి లారీల కొరత లేకుండా చూడాలని త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కటింగ్ లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. మిల్లు యజమానులు ధాన్యం కట్టింగ్ అక్రమంగా చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, డి.సి.ఓ మాలోతు వాళ్య నాయక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మే 27, ప్రభాతవార్త

మండలంలోని పనికర గ్రామానికి చెందిన చెరుకు సునీత– రాజుల ఇందిరమ్మ ఇంటిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు వరప్రదాయనిగా ఇందిరమ్మ ఇండ్లపథకం ప్రవేశ పెట్టడం చాలా ఆనందదాయకమన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ప్రతిఒక్క పథకం అందుతుందన్నారు. వారి వెంట మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, కొనిజెటి బిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా అదృశ్యం కేసు నమోదు

కాజిపేట్ మండల్ మే27(ప్రభాతవార్త)



కాజీపేట, అంబేద్కర్ నగర్ లోని అయిల.సరోజ భర్త నగేష్‌వయసు 60 సం, గౌడ కులం, ఇంటి నెం25/10/57, తేది, 25/05/2026 సోమవారం రోజు మద్యాహ్నం 2:00 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగిరాలేదు తేది 26/05/26 మంగళవారం రోజున అయిల.సంపత్ కుమార్ తండ్రి నగేష్ ఉదయం 10 గంటలకు రాగా ఇంటిముందువారు వెళ్ళి తిరిగి రాలేదని చెప్పారు. తన కుటుంబసభ్యులకు బంధువులకు పోన్ చేసి తెలుసుకోగా రాలేదని తెలుపగా అయిల.సరోజ గురించి వెతికిన ఆచూకీ తెలియలేదని అయిల.సరోజ కు పిట్స్, షుగర్ మతిస్థిమితం సరిగా ఉండదని ఎత్తు5.1 చామన చాయ రంగు, గుండ్రని ముఖం, మెరూన్ కలర్ జాకెట్, పూలచీర, ధరించినదని ఆమె ఆచూకి కనుగొనాలని పిర్యాదు, పై, క్రైంనం130/2026యు/హెచ్ మహిళాతప్పిపోయిందని కేసు నమోదు చేసి ఆచూకీ సేకరించే ప్రక్రియను ప్రారంభించనైనది తెలిసినవారు క్రింది. నెంబర్లకు సమాచారం యివ్వగలరు, 8712583765, 9553994182, 8712685008,

# బాల్క సుమన్ పైన సుమోటోగా కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి

**భూపాలపల్లి ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి**

భూపాలపల్లి, మే 27, ప్రభాతవార్త

బాల్క సుమన్ పైన సుమోటోగా కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని భూపాలపల్లి ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బేతల్లి మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోభూపాలపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మిలిటెంట్ కార్యకలాపాలను పోత్సహించడం జిఎం ఆఫీస్ , సింగరేణి భవన్ , తగలబెట్టాలని టీబీజీకేస్ కార్యకర్తలు ఇలాంటి కార్యక్రమాలు చేయాలని మాట్లాడడం సరి అయినది కాదు అను హెచ్చరించారు. రైలు రోకో నిర్వహించి రైలు పట్టాలను కోయాలని అనడం మిల్టెంట్ కార్యక్రమాలు నిర్వహించాలి దానికి కావలసిన డబ్బులు వస్తాయని అనడం సరి అయినది కాదు అని అన్నారు . ఇలా మాట్లాడి కార్మికులను రెచ్చగొట్టడం సరియైన పద్ధతి కాదని వెంటనే బాల్క సుమన్ పైన సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు షేక్ హుస్సేన్, బొడ్డు అశోక్, పసినూటి రాజేందర్, బ్రాంచీ సెక్రటరీలు రవికిరన్, నవీన్ కుమార్, కంకణాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతన్నల సమస్యలపై బీజేపీ ఆరా..

**రైతాంగానికి అండగా ఉంటామని భరోసా**

భూపాలపల్లి, మే 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్ వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతు గోస – బీజేపీ భరోసా" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు కాటిపెల్లి వెంకటరమణారెడ్డి , పైడి రాకేష్ రెడ్డి , రామారావు పటేల్ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి ,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బసవపురం లక్ష్మి నర్సయ్య , ఉపాధ్యక్షులు రాగిడి తిరుపతి రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి బద్దం మైపాల్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, బీజేపీ కార్యకర్తలతో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నాయకులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడిన నాయకులకు రైతన్నలు తమ గోడును వివరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండటం, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం, వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడం, సకాలంలో చెల్లింపులు జరగక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాలను రైతులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించడం వల్ల తెలంగాణ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు తీవ్ర గందరగోళానికి గురయ్యాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోదాములు, తాగునీరు, నీడ, సరైన రవాణా సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు పడితే ధాన్యం పూర్తిగా తడిసి రైతులు లక్షల్లో నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా సకాలంలో డబ్బులు చెల్లించక రైతాంగాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత పూర్తిగా లోపించిందని, రైతులకు న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రైతాంగానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు బీజేపీ పోరాటం ఆగదని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని, రైతాంగ హక్కుల కోసం ప్రతి స్థాయిలో పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి

**-డీసీపీ అంఖిత్‌కుమార్**

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త



బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఈస్ట్‌జోన్ డీసీపీ అంఖిత్‌కుమార్ అన్నారు. బుధవారం నర్సంపేట పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో బక్రీద్ పండుగ నేపథ్యంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగను అందరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు, ఎలాంటి ప్రోద్బలాలకు లోను కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, దుగ్గొండి సిఐ సాయి రామన్న, నల్లబెల్లి, ఖానాపూర్, నర్సంపేట ఎస్సైలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా అధనపు**

**కలెక్టర్ అనిల్‌కుమార్**

మహబూబాబాద్ రూరల్,మే27,ప్రభాతవార్త:

జూన్ 2న కలెక్టరేట్‌లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేడుకల్లో ప్రొటోకాల్ ప్రకారం అతిధులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిపై ప్రసంగం కాపి సిద్ధం చేయాలని, వేదిక, సీటింగ్, స్నాక్స్, సౌండ్స్, లైటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలన్నారు. త్రాగునీరు సిద్ధంగా ఉంచాలని, సానిటేషన్ చేయాలని, అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ముస్లిం వ్యక్తికి ఫజల్ మిత్ర ఆధ్వర్యంలో అంత్యక్రియలు

మహబూబాబాద్ టౌన్,మే27,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద షేక్ లతీఫ్ అనే ముస్లిం అనాధ వ్యక్తి మరణించగా విషయం తెలుసుకున్న టౌన్ పోలీసులు స్థానికంగా ఉండే ఎల్ఐసి నయీమ్, సర్వర్ పాన్‌షాప్ యజమాని ఫజల్ మిత్ర బృందానికి సమాచారం అందించారు. అనంతరం కంకర బోర్డ్ యూత్ సభ్యులు, అల్ అన్సార్ సభ్యుడు నయీమ్ తదితరులు మానవత్వంతో ముందుకు వచ్చి అనాధ మృతదేహానికి ముస్లిం సాంప్రదాయాల ప్రకారం ఖననం చేశారు. మృతుని ఆత్మకు అల్లాహ్ జన్నత్ ప్రసాదించాలని ప్రార్ధనలు చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు.

## హోంగార్డు ఉపేందర్ పదవీ విరమణ

**-ఘనంగా సన్మానించిన ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ టౌన్,మే27,ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ శాఖలోసుదీర్ఘకాలంగా సేవలందించిన హోంగార్డు ఉపేందర్ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోంగార్డు ఉపేందర్‌ను జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు పోలీస్ శాఖలో కీలకభాగమని, ప్రజా భద్రత, విధి నిర్వహణలో వారు అందించే సేవలు ప్రశంసనీయం అన్నారు. ఉపేందర్ తన విదుల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి సహచరులకు ఆదర్శంగా నిలిచారని, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్. ఆర్.ఐ భాస్కర్, కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, భక్తికి ప్రతీక బక్రిద్ అని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు. భక్తిశ్రద్ధలతో జరిపే అందరి ప్రార్ధనలు ఫలించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని గుర్తుచేశారు. నిస్వార్ధమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాప్తి చేయడమే బక్రీద్ ముఖ్య ఉద్దేశ్యమని, మహ్మద్ ప్రవక్త, ఇబ్రహీం త్యాగాన్ని తెలియజేస్తూ శాంతి సామరస్యాలతో జీవించాలని బక్రిద్ పండుగ సందేశం చాటి చెబుతుందన్నారు.

## విద్యా, వైద్యం అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ**

**చేసిన ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో విద్యా, వైద్యం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. పలు వార్డుల్లో పర్యటించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సమయానికి రావడం లేదని, పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడంతో వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద, మద్యతరగతి ప్రజలు వస్తారని ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అందరికి వైద్యం అందాలనే లక్ష్యంతో జిల్లాలో 300పడకల ఆసుపత్రి, డైయాలసిస్ సెంటర్, మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సేవలు అందిస్తుందని గుర్తుచేశారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు సేవలందించాలని సూచించారు. ఈ తనిఖీలో ఎమ్మెల్యే వెంట అధికారులు, వైద్యులు ఉన్నారు.

## ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలి

**-రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ**

**-జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ టౌన్,మే27,ప్రభాతవార్త:



పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత గంజా, మత్తు పదార్ధాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత పోలీస్ అధికారిపై ఉందన్నారు. గ్రామస్థాయిలో రాత్రి పహారా విస్తృతంగా నిర్వహించాలన్నారు. అలాగే రూరల్ పరిధిలో ఉన్న హోటల్స్, లాడ్జిలను తనిఖీ చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. గంజా, మత్తుపదార్ధాల సమాచారం తెలిసిన వెంటనే 8712656999నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## ఛలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



ఈ నెల 31న హైద్రాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరుగనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీతో ప్రత్యేక సమావేశం జరుగుతుందని జిల్లా నుండి ఉద్య నాయకులు, కమిటీలు, నియోజకవర్గ, మండల బాధ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

బయ్యారం,మే27,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ సీనియర్ నాయకులు మోడెం సారయ్య గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. వారి భౌతికకాయాన్ని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిపి గుగులోతు కిషన్‌నాయక్ సందర్శించి నివాళులు అర్పించారు. సారయ్య భౌతికంగా మన మద్య లేకపోవడం బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా ఈ నెల 25న జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, రైల్వే హెడ్‌కానిస్టేబుల్ మాడే రాజమల్లు మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రాజమల్లు కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తామని కిషన్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు తాటి జనార్ధన్, కంకటి నారాయణ, నందగిరి భద్రయ్య, నందిపాటి భవాని, రంజిత్, సతీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో రైతులకు అనేక లాభాలు

గార్ల,మే27,ప్రభాతవార్త:

పంట మార్పిడి విధానం పాటించడం ద్వారా రైతులకు అనేక ఆర్ధిక లాభాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని శేరిపురం రైతు వేధికలో రైతులకు పంట మార్పిడిపై లాభాలు, పంట అవశేషాలు కాల్చడం ద్వారా కలుగు నష్టాలు, నానో యూరియా వాడకం వలన కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి విధానంతో నేల సారవంతమై చీడ, పీడ వ్యాదులు తగ్గడమే గాక ఎరువుల ఖర్చు, నీటి వినియోగం తగ్గుతుందని పంట దిగుబడులు స్థిరంగా ఉండి రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా నేల సారం తగ్గి పంటకు అవసరమయ్యే సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో తిరిగి అమ్మేవారి వద్ద విత్తనాలు కొని మోసపోవద్దని, లైసెన్స్ కలిగిన అదీకృత డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి రసీదును పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతికిషన్, ఏఈవో రాజ్యలక్ష్మి, ఫార్మింగ్ వాలంటీర్ శ్రీచరణ్, రైతులు పాల్గొన్నారు.



# డోర్నకల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

**రెండున్నర సంవత్సరాల్లోనే 600 కోట్ల నిధులు మంజూరు**

**డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

*నరసింహుల పేట మే 27 ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష ్యం అని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం మండలంలోని లోక్యతండ లాలితండా గోల్ బోడకా తండా జయపురం కొమ్మలవంచ గ్రామాలలో మహిళా శ్రీ శక్తి భవనాలు శంకుస్థాపనలు సిసి రోడ్లు ప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఆనాటి పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధికి నోచుకోక వెనకబడుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ ప్రాంతం నిధులు నీరు ఉద్యోగాలు ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఎంతోమంది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి ప్రాణాలను బలి చేసుకోవడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలు ప్రాణ త్యాగాలకు చెల్లించిపోయి ఆనాటి కాంగ్రెస్ పార్టీ అధికార పాలనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అమ్మ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని ఆనాడు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలో 18 వేల కోట్లు మిగులు బడ్జెట్లతో ఏర్పాటు చేసిన తెలంగాణ 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో పది లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన అనంతరం ఆనాటి పాలకుల చేసిన అప్పు వడ్డీ చెల్లిస్తూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రతి సంక్షేమ పథకాలను అమలుపరిచి ముందుకు సాగుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ పండిన పంటలకు మద్దతు ధర సన్న రకం వరికి 500 రూపాయల బోనస్ పంటలకు పంట భరోసా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇటు సంక్షేమ పథకాలు ఒకవైపు గ్రామాల అభివృద్ధికి విద్య వైద్యం రోడ్ల వసతికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిందుకు కృషి చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక ఏయ్ సుగుణాకర్ మండల పార్టీ అధ్యక్షుడు జినికల రమేష్ సర్పంచులు రాజేందర్ నాయక్ బాబురావు రవీందర్ నెల కుర్తి రేణుక అశోక్ రెడ్డి పెదమాముల యాకయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు దాస రోజు రాజశేఖర్ చిర్ర సతీష్ మహబూబ్ ఖాన్ గుండె గాని వెంకన్న గౌడ్ రేఖ అనిల్ నిమ్మల శీను దేవిలాల్ తోట సురేష్ హరిలాల్ రవీందర్ రెడ్డి రజనీకాంత్ రామకృష్ణ ఉపేందర్ డాక్టర్ వెంకన్న ఉప సర్పంచులు రవి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు





## యువత మత్తు వీడి ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

**ఇనుగుర్తి ఎస్సై గంగారపు కరుణాకర్ ఇనుగుర్తిలో జాగిలంతో ముమ్మర తనిఖీలు**

*ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాలతో ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై జి.కరుణాకర్ ఆధ్వర్యంలో గంజాయి నిర్మూలనకై బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. యువత మత్తు బారిన పడకుండా అడ్డుకట్ట వేసేందుకు నార్కోటిక్ జాగిలం మ్యాక్స్ హ్యాండ్లర్ పి. శివరాజ్



బృందంతో కలిసి గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రదేశాలు, యువత గుమి కూడే ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. క్షణికానందం కోసం గంజాయికి బానిసలై భవిష్యత్తు పాడు చేసుకోవద్దని, చదువు, క్రీడలు, ఉద్యోగాలపై దృష్టి పెట్టి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని యువతకు సూచించారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగంపై ఎటువంటి సమాచారం తెలిసినా తక్షణమే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన ఆయన, డ్రగ్ ఫ్రీ సమాజ నిర్మాణానికి ప్రజలంతా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్

*ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ బుధవారం ఇనుగుర్తి మండలంలో పర్యటించి, ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగెల్లి నర్సయ్య ఇటీవల మృతి చెందగా, ఎమ్మెల్యే మురళీ నాయక్ వారి స్వగృహానికి చేరుకుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నిమ్మల బిక్షమయ్య మరణించడంతో వారి ఇంటికి కూడా వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెబుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, మండల పార్టీ అధ్యక్షులు, కోమటిపల్లి గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, గుజ్జునూరి బాబురావు, చిన్నాల కట్టయ్య, కొట్టం రమణారెడ్డి, ముదిగొండ శ్రీనివాస్ రెడ్డి, తుమ్మనపల్లి సతీష్ చారి, బైరు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, వల్లంల మురళి తదితర ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కట్ట మరమ్మతు చేశారు రివిట్మెంట్ వదిలేశారు

*నెల్లికుదురు మే 27 ప్రభాతవార్త :*

మండలంలోని రావిరాల గ్రామంలో పెద్ద చెరువు గత వరదల కారణంగా గండిపడి తెగిపోయి గ్రామంలో పశువులు గొర్రెలు మేకలు వరదలో కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడిన సంఘటన అందరికీ విదితమే ప్రభుత్వం చెరువు కట్ట మరమ్మత్తు కొరకు రూ" 53 లక్షలు మంజూరు చేసింది కట్టమరమతులు చేపట్టిన గుత్తేదారు మరమ్మత్తు తో పాటు చెరువులోపల కట్టకు రివీట్ మెంట్ (రాతి కట్టడం ) చేయాల్సి ఉన్న చేయకుండా నిలిపివేశారు దీంతో గ్రామంలోని ప్రజలు రైతులు చెరువు కట్ట నాణ్యత లోపం వల్ల వరదలు వచ్చి కొట్టుకుపోయే పరిస్థితి మళ్లీ ఉందని ఆందోళన చెందుతున్నారు అధికారులు స్పందించి రివిట్మెంట్ పనులు



జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

**అధికారులకు చెప్పిన స్పందన లేదు : సర్పంచ్ కత్తుల కళ్యాణి**

చెరువు కట్ట మరమ్మత్తు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించి దృఢంగా మరమ్మతు చేయాలని కట్ట లోపటి భాగంలో రివిట్మెంట్ చేయాలని గుత్తేదారితోపాటు అధికారులకు అనేకమార్లు విన్నవించినా స్పందనలేదు జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి రివిట్మెంట్ పనులు జరిగేలా చూడాలి ..

**వర్షాలు పడక ముందే పనులు చేయాలి:**

గ్రామస్తులు వర్షాలు పడకముందే కట్టకు సంబంధించిన రివిట్మెంటు తోపాటు ఇతర మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి పనులు పూర్తి చేయని యెడల గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోరు అవసరమైతే ఉన్నతాధికారుల తోపాటు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపించుకుంటాం మళ్లీ వరదలు వస్తే తట్టుకునే శక్తి మాకు లేదు ..

**బడ్జెట్ వరకు పనులు చేశాం:**

సుష్మ ఐబీ ఏ ఈ వరదల కారణంగా తెగిపోయిన కట్ట మరమ్మతుకు ప్రభుత్వానికి రూ" 73 లక్షల ప్రతిపాదనలు పంపాము రూ" 53 లక్షలు మంజూరి అయ్యాయి ఆ నిధులు కట్ట మరమ్మతుకు మత్తడి మరమ్మతులకు సరిపోయాయి రెవిట్మెంటు కొరకు తిరిగి ప్రతిపాదనలు పంపుతాము

## జనగణనలో ఎన్యుమరేటర్ల తిప్పలు...

*నెల్లికుదురు, మే 27 ప్రభాతవార్త :*

ప్రభుత్వం తలపెట్టిన జనగణన, గృహ గణన కుటుంబ గణన లో భాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా నియమించిన విషయం తెలిసిందే. విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉపాధ్యాయులు తమకు ఎదురౌతున్న సమస్యల గురించి బుధవారం తహసీల్దార్ చందా నరేష్ తో పాటు ఎంఈఓ రాందాస్ కు వినతిపత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ .శిక్షణలో చెప్పిన దానికి విరుద్ధంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని గ్రామస్థాయి లో గృహ గణన లో భాగంగా వెళ్ళినప్పుడు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా డేటా ను ఆన్లైన్లో ఇంటి యజమాని చెప్పినట్లుగా ఉన్నది ఉన్నట్లుగా నమోదు చేస్తే అధికారులతో తలనొప్పి,ఒక ఇంట్లో మరుగుదొడ్డి సదుపాయం లేదు అని యజమాని చెబుతాడు అతడు చెప్పిన ప్రకారం యాప్ లో ఎంట్రీ చేస్తే ఈ రోజుల్లో కూడా మరుగుదొడ్డి లేకుండా ఉన్నారా అని పై అధికారుల ఒత్తిడి,ఆన్లైన్లో డేటా నమోదు విషయంలో అన్నింటికీ ఎన్యుమరేటర్లే బాధ్యులు అంటున్నారన్నారు. అలా కాకుండా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఎన్యుమరేటర్లు యజమాని ఇంట్లో, ఆవరణలో ఏ వసతి ఉందో చూసి ఏది ఉంటే అదే రాసే అవకాశం కల్పించాలని కోరారు ఉన్నది ఉన్నట్లుగా యాప్ లో నమోదు చేసే స్వేచ్ఛ ఎన్యుమరేటర్లకు ఇవ్వాలని ,ఎన్యుమరేటర్లపై ఎలాంటి ఒత్తిడి ఉండకుండా ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించేలా స్వేచ్ఛ ఇవ్వాలని ,యజమాని చెప్పిన దానినే యాప్ లో నమోదు చేస్తే వాస్తవ పరిస్థితులు రాసినందుకు అధికారులు ఎన్యుమరేటర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ సంఘాల నాయకులు మండల రాజు డిటిఎఫ్,సంఘ శ్రీనివాస్ టి పి టి ఎస్. జనార్ధన్ యు టి ఎఫ్, శ్రీనివాస్ పి ఆర్ టి యు, ఉపాధ్యాయులు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు ఉన్నారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ....

కేసముద్రం మే 27 ప్రభాతవార్త..........

సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో లయన్ మారగాని కృష్ణ కుమారుడు మారగాని



సత్య కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, చల్లమల్ల కిరణ్ కుమార్, చింత కరుణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్, మడిపెద్ది వెంకటేష్, మారగాని శ్రీధర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

నర్మెట, మే 27 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలో పలుప్రదేశాలలో ఉపాధిహామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ సూచనలతో ఉపసర్పంచ్ కొలెపాకస్వామి సోమవారం మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధిహామీ పనులను చేసి



అదనపు ఆదాయంగా పరిగణించి ఆర్థికస్వావలంబన పొందాలన్నారు. వేసవితాపం అధికంగా ఉన్నందున తగుజాగ్రత్తలు పాటించాలని, అదే ఉద్దేశంతో సర్పంచ్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలెపాక యాదగిరి, నిమ్మకంటి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పింగిలి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ఇనుగుర్తి, మే 27, ప్రభాతవార్త:

మండలం కేంద్రంలోని మాజీ ఎంపిటిసి, బారాస నాయకులు పింగిలి శ్రీనివాస్ మాతృమూర్తి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం నాడు దశదినకర్మ సందర్భంగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ లు శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చి రాధమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బారాస గ్రామ అధ్యక్షులు బేతమళ్ల చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, రహీం,రాజన్న, నాయకులు పప్పుల వెంకన్న(108),నవనందుల శ్రీనివాస్, గద్దం శ్రీకాంత్, బోళ్ల కొమురయ్య,గుజ్జునూరి వెంకన్న, మల్లెపాక రమేష్, చావల మల్లేష్,వీరితో పాటు వివిధ పార్టీ ల నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, అయ్యగారిపల్లె సర్పంచ్ మలిశెట్టి శోభన్, మున్నూరు కాపు నాయకులు కొంతం నరేందర్, ఆది చందు,శ్రీరాం చందర్, మట్టపెల్లి అశోక్,భాజపా, సీపీఐ, సీపీఎం నాయకుల తో పాటు ప్రభుత్వ ఉద్యోగులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు.తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బడే నాగజ్యోతి

గంగారం మే 27,ప్రభాతవార్త

గంగారం మండలం పూనుగొండ్ల గ్రామానికి చెందిన నూతన వధూవరులైన పెనక సందీప్, నిరోషాలని ఆశీర్వదించిన,బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్, బడే నాగజ్యోతి జగదీష్ బుధవారం



పోనుగొండ్ల గ్రామం లో పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులన, ఆశీర్వదించారు అనంతరం చింతగూడ సర్పంచ్, ఈర్ప స్వరూప రఘుపతి దంపతుల ఇటీవల కాలం వివాహం జరిగిన కుమారుడు,కోడలు, దంపతులను ఆశీర్వాదించారు అనంతరం గంగారం లో ఇటీవల కాలం జరిగిన స్వరూపక్క అన్న కొడుకు వివాహం రాజు దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య, జిల్లా నాయకులు జగదీష్, మాజీ సర్పంచ్ గోగ్గల లక్ష్మయ్య, జంగాలపల్లి మాజీ సర్పంచ్ బాలకృష్ణ తిరుమలగండి సర్పంచ్ తాటి కృష్ణారావు పొనుగొండ్ల,సర్పంచ్ ఇర్ప సుధాకర్ సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, వెంకన్న (లోడి) దుర్గం నారాయణ ఈసం నరేష్ ఇర్ప రఘుపతి మహిళా నాయకురాలు ఈసం రమ ఈసం రామారావు మహేష్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాలు అనర్థదాయకం

గూడూరు, మే 27, ప్రభాతవార్త

బాల్యవివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీతకొమ్మాలు నాయక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను కలిసిన అంగన్వాడీ టీచర్లు మహిళా వారోత్సవాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రామక్క, అనిత, ప్రకృత, సువర్ణ, ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇండియన్ బ్యాంక్ మేనేజర్‌ను సన్మానించిన ఖాతాదారులు

కొత్తగూడ మే 27 ప్రభాత వార్త :

మండల కేంద్రంలో ని ఇండియన్ బ్యాంక్ నూతన మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన కంజర్ల సురేష్ ను ఖాతాదారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

గతంలో 2012 నుండి 2014 వరకు ఇదే బ్యాంక్‌లో క్యాషియర్‌గా పనిచేసి, తాజాగా ఆయన చెన్నై కిల్పేంతూర్ బ్రాంచ్!!!లో మేనేజర్ పనిచేస్తూ!!!బదిలీల ప్రక్రియలో భాగంగా కొత్తగూడ శాఖకు మేనేజర్‌గా బదిలీపై తిరిగి రావడంతో ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మేనేజర్ సురేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఖాతాదారులు బానోతు హరిలాల్, బానోత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థిని సన్మానిస్తున్న మంత్రి సీతక్క

కొత్తగూడ మే 27 ప్రభాతవార్త :



మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఓటాయి పాఠశాలలో పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తున్న మంత్రి సీతక్క, కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖధికారి సత్యనారాయణ మూర్తి, ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మ నారాయణ, గంగారం ఎం ఈ ఓ , ఓటాయి!!!హెచ్ ఎం రామాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు కోటేశ్వర్, డాక్టర్ పులసం సాంబయ్య పాల్గొన్నారు.

## నాబార్డ్ నిధుల మంజూరు చేయాలి మంత్రికి వినతి : చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి

కొత్తగూడ మే 27 ప్రభాతవార్త :

కొత్తగూడ మండలం పొగుళ్లపల్లికి చెందిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ రైతుల సంక్షేమం కోసం ముందుకు



సాగుతోంది.తాజాగా ఈ సంఘం ఎఫ్ పి ఓ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో ఎంపికైంది.ఈ క్రమంలో సంఘంలోని 750 మంది సభ్యులు ఒక్కొక్కరు రూ. 2,000 చొప్పున మొత్తం15 లక్షల రూపాయలను ఎఫ్ పి ఓ ఖాతాలో జమ చేసి తమ నిబద్ధతను చాటుకున్నారు.అయితే, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరచడానికి మండలంలో సరైన గోదాములు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.దీనిపై స్పందించిన పి ఏ సి ఎస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడలో జరిగిన రైతు వేదిక ప్రజా దర్బార్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నాబార్డ్ నిధుల ద్వారా 2,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను, పెట్రోల్ బంకును వెంటనే మంజూరు చేయాలని కోరారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయడం తగదు



చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయడం తగదని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని ముగ్ధంపురం, పాతముగ్ధంపురం, జోజిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోళ్లు ఎలా జరుగుతున్నాయో పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి వారి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఏమాత్రం ఆందోళన చెందకూడదన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్రాల నిర్వాహకులు, రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. తూకం రవాణా, గన్ని సంచులు, వారికి అందుబాటులో ఉంచాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు.

**-ఎల్లాయిగూడెంలో అటవీ భూముల పరిశీలన....**

కాగా జిల్లా కలెక్టర్ మండలంలోని ఎల్లాయిగూడెం, జల్లి, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లోని అటవీ భుములను కలెక్టర్ పరిశీలించారు. సాగు చేసే రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వారికి చెందాల్సిన హక్కులు వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగులో ఉన్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటామన్నారు. అలాగే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందివ్వాలని సంబంధిత రెవిన్యూ అటవీశాఖాధికారులకు ఆదేశించారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు సైతం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీసీవో నీరజ, తహసీల్దార్ అబీద్అలీ, ఎల్లాయిగూడెం సర్పంచ్ జినుకల కనకమల్లు, ఉపసర్పంచ్ పానుగంటి కొమురయ్య, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి తదితరులు ఉన్నారు.



## సరస్వతీ అంత్య పుష్కరాలకు మొదటిరోజు 80 ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవానీ ప్రసాద్

మే 21 , ప్రభాతవార్త , హన్మకొండ టౌన్ :



అత్యంత పవిత్రమైన సరస్వతి పుష్కరాలు 2026 పురస్కరించుకొని కాలేశ్వరం వెళ్లే భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీస్ లని విజయవంతంగా నడుపుతుంది. గురువారం అనగా 21 .0 5 .2026 సాయంత్రము( 19 .00 ) 7 గంటల వరకు మొత్తము 80 బస్సులు నడపగా 2648 మంది ప్రయాణికులు ప్రయాణించినారు. హనుమకొండ నుంచి కాలేశ్వరం రూట్ లో వరంగల్ రీజియన్ పరిధిలో తొమ్మిది డిపోల నుండి 52 బస్సులు నడపగా 2201 మంది ప్రయాణికులు కాలేశ్వరం కి చేరుకున్నారు. అదేవిధంగా భూపాలపల్లి నుండి కాళేశ్వరం కి 28 బస్సులు 447 మంది ప్రయాణికులు ప్రయాణించినారు. మొత్తము 80 బస్సులు 2648 ప్రయాణికులు ప్రయాణించినారు. భక్తుల రద్దీని ఆర్టీసీ అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తున్నారు అని అన్నారు. భక్తులందరూ ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా వరంగల్ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ కోరారు.

## మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్ లను ప్రారంభించిన

# ఎమ్మెల్యే నాయిని, కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

మే 21, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :



ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగర ప్రజలకు ఉపశమనం కల్పించే దిశగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏ నగరంలో లేని విధంగా వినూత్నంగా ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టాప్‌లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో మరియు పబ్లిక్ గార్డెన్స్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన మిస్టింగ్ వాటర్ బస్ స్టేషన్‌లను ప్రారంభించి పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజా రవాణా వినియోగదారులకు తాత్కాలిక శీతల వాతావరణాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక మిస్టింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్, కరీంనగర్ వంటి నగరాలు ప్రస్తుతం ప్రాంతీయ వాణిజ్య, వ్యాపార మరియు సేవా కేంద్రాలుగా అభివృద్ధి చెందాయని అన్నారు. పరిసర గ్రామీణ, ఉపనగర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ భారీ సంఖ్యలో ప్రజలు ఈ నగరాలకు రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. వీరిలో అధిక శాతం మంది ప్రజలు బస్సులు, ఆటోలు వంటి ప్రజా రవాణా వ్యవస్థలపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. నగరాల్లో ఉద్యోగాలు, విద్య, వైద్య సేవలు తదితర అవసరాల కోసం ప్రజలు ఎక్కువగా బస్ సర్వీసులను వినియోగిస్తున్న నేపథ్యంలో బస్ స్టాప్‌లు, వేచి చూసే ప్రాంతాల్లో రోజువారీగా భారీ రద్దీ నెలకొంటోందన్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్ సమయంలో ప్రయాణికులు తీవ్ర ఎండలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం, భద్రత, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిస్టింగ్ బస్ స్టాప్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు మిస్సింగ్ వ్యవస్థలు సమర్థవంతమైన పరిష్కారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధిక పీడన నాజిల్స్ ద్వారా విడుదలయ్యే సూక్ష్మ నీటి బిందువులు గాలిలో ఆవిరైపోతూ పరిసర ప్రాంత ఉష్ణోగ్రతను సుమారు 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గించగలరని వివరించారు. ఈ మిస్సింగ్ వ్యవస్థల ప్రధాన ఉద్దేశం బస్ స్టాప్ పరిసర ప్రాంతాలలో తాత్కాలికంగా చల్లని వాతావరణాన్ని సృష్టించి ప్రయాణికులకు సౌకర్యవంతమైన అనుభూతిని కల్పించడమేనని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, నాయకులు బిన్నీ, లక్ష్మణ్, తోట పవన్, మనోహర్, అధికారులు, విద్యావన అధికారి రమేష్ , ఈఈ రవికుమార్, డిఈ రాజ్ కుమార్, ఏఈ హరి తదితర ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం - మరొకరి ప్రాణాలు కాపాడుదాం

### బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల మే 21 (ప్రభాత వార్త )



అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ లో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం బిజెపి పట్టణ శ్రేణులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ మాట్లాడుతూ రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కుమార్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, బిజెపి నాయకులు మెంతుల సురేష్, సంఘ నరేష్, కుంటమల్ల గణేష్, తడక పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

### మంత్రి శ్రీధర్ బాబు

మే 21 (ప్రభాత వార్త ) సుబేదారి :



కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు హాజరయ్యే భక్తుల కోసం తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి రాసిజ్ఞా రెడ్డి, అర్జున్ రెడ్డి, హర్షవర్ధన్, హన్మకొండ జిల్లా సుబేదారి ఎక్సైజ్ కాలనీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ. మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. తనయ చిల్డ్రన్ హాస్పిటల్ యజమాన్యం చేస్తున్న సామాజిక సేవను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి పిల్లలకు పరీక్షలు నిర్వహించి మందులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనయ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి రసిజ్ఞా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్ కుమార్, భారతి, హాస్పటల్ సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

## బ్యాగు దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

కాజీపేట్ మండల్ మే27(ప్రభాతవార్త)

తేది 27052026 రోజున జి.ప్రేమ్ కుమార్ తండ్రి స్వామి నివాసం అమీపేట్ హైదరాబాద్ ట్రైన్ నెంబర్ 17013 హదప్సర్ ఎక్సైస్ లో ఎస్7 కోచ్ లో ప్రయాణిస్తుండగా రైలు జనగాం రైల్వే స్టేషన్ సమీపిస్తుండగా నేరస్థుడైన విశాల్ తండ్రి మొగులప్ప వయసు 25 ఇయర్స్ నివాసం బీదర్ కర్ణాటక అను అతను బలవంతంగా జి.ప్రేమ్ కుమార్ బ్యాగు దొంగలించి పారిపోయినాడు వెంటనే విషయాన్నీ ప్రేమ్ కుమార్ రైల్వే కంట్రోల్ కు తెలుపగా రైలు కాజీపేట రైల్వే స్టేషన్ చేరుకున్నాక జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ పోలీస్ వారు రైల్ లో తనిఖీ జరిపి నేరస్తుణ్ణి విశాల్ ను పట్టుకున్నారు. అతని నుడి ప్రేమ్ కుమార్ యొక్క బ్యాగ్ ను స్వాధీనపరుచుకున్నారు. బాగ్ లో 1. రెండు, మొబైల్, ఫోన్(వివో, ఒప్పో) , 2. ఎయిర్ బ్యాండ్, 3. నగదు 10,500/మొత్తం విలువ 35,500/, తదుపరి ప్రేమ్ కుమార్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి నేరస్తుడు విశాల్ ను అరెస్ట్ చేశారు.

## స్థానిక కార్మికులకు న్యాయం చేయాలి

హసన్ పర్తి, మే 26, ప్రభాతవార్త.



గత 40 సంవత్సరాలుగా హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల రైల్వే స్లీపర్ తయారీ కంపెనీలో పనిచేస్తున్న స్థానిక కార్మికులను కాదంటూ వక్క రాష్ట్రాల నుంచి కార్మికుల ద్వారా పనిచేయించడం మానుకొని స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని ఎల్లాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్ డిమాండ్ చేశాడు. కొద్ది రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ ఇతర రాష్ట్రాల కార్మికులతో కమిటీని వేసి గౌరవ అధ్యక్షులు ప్రకటించుకోవడం స్థానిక కార్మికులకు అన్యాయం చేయడమేనని సునీల్ దుయ్యబట్టాడు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీల్ మాట్లాడుతూ ఎల్లాపూర్ రైల్వే బ్రిక్స్ తయారీ కంపెనీ కార్మికులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి పూర్తిస్థాయిలో మద్దతు తెలిపినట్లు ఆయన తెలిపాడు. కంపెనీలో పనిచేస్తున్న 30 మంది కార్మికులను తొలగించారని దీంతో కార్మికులు ఆందోళన చేపట్టారని ఆయన తెలిపాడు. లోకల్ కార్మికులను తొలగించి ఒరిస్సా రాష్ట్రం నుంచి వచ్చిన కార్మికులను విధుల్లో పెట్టుకుంటున్నారంటూ లోకల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోకల్ కార్మికులపై జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ యాజమాన్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తక్షణమే యాజమాన్యం తొలగించిన లోకల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లోకల్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాలుగా కంపెనీలో పని చేస్తున్న కార్మికులను తొలగించి ఇతర రాష్ట్రాల కార్మికులను పనిలో పెట్టుకోవడం ద్వారా తమ ఉపాధిని నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ స్థానిక కార్మికులకు మద్దతు తెలుపుతూ స్థానికతను కాపాడాలని సునీల్ కోరాడు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి.

. నడికుడ,మే 27(ప్రభత వార్త):

మండలం నర్సక్కపల్లి, నడికుడ, చౌటుపర్తి గ్రామాలలో ఇటీవల మృతిచెందిన బండి రాజయ్య, గడ్డం సత్తయ్య, సురావు ప్రవీణ్, నారగాని సుగుణ, ల్యాదేళ్ళ సమ్మయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## టీ ఆర్ ఎస్ పార్టీ జెండా పండగలో సుడిగాలి పర్యటన..

నడికూడ,మే 27(ప్రభత వార్త):

టిఆర్ఎస్ పార్టీ జెండా పండుగలో భాగంగా పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమించబడ్డ సొల్లి కిషోర్ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి పరకాల టీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవితమ్మ ఆదేశించిన మే 20 నుండి జూన్ 20 వరకు జరిగే జెండా పండుగలో పరకాల నియోజకవర్గ జెండా పండగ ఇంచార్జి కిషోర్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో గ్రామస్థాయి వరకు పెద్ద ఎత్తున పార్టీ జెండాలు ఆవిష్కరించి కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటుగా పార్టీ విధానాలను,పాంచ జన్య నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు మా వంతుగా కృషి చేస్తామని అని పార్టీ నాయకులు అన్నారు.2 వ తేదీన జరిగే టీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ, జెండా గద్దె పర్మిషన్ కోసం పరకాల మున్సిపల్ కమిషనర్,నడికూడ మండల ఎమ్మార్వో రాణికి వినత పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నియోజకవర్గ నాయకులు బొచ్చు రాజు దండు సుధాకర్, జల్లగిరి రమేష్, చుక్క ప్రభాస్ అఖిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా యువ నాయకులు పోగుల సుతేజ్ , గణేష్, దినేష్, సిద్దు, శ్యామ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళల సమస్యల పరిష్కారానికి జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభం

ఆత్మకూరు ప్రభాతవార్త మే 27

మండలంలో మహిళల సమస్యల పరిష్కారం, కుటుంబ వివాదాల నివారణ, మహిళల సాధికారత లక్ష్యంగా స్వర్ణ భారతి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ రిసోర్స్ సెంటర్ను ప్రారంభించారు. మహిళలకు భద్రత, సామాజిక అవగాహన కల్పించడంతో పాటు సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి డిఆర్ డివో,డిఆర్డిఏ హనుమకొండ మేనేజర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం పద్మప్రియ, ఏపీఎం సుజాత పాల్గొని మహిళల సాధికారతకు జెండర్ రిసోర్స్ సెంటర్ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి రుద్రతో పాటు వివిధ గ్రామాల మహిళా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండర్ రిసోర్స్ సెంటర్ ద్వారా మండల పరిధిలో కుటుంబ తగాదాలు, భార్యాభర్తల మధ్య విభేదాలు, మహిళలకు సంబంధించిన సమస్యలు, బాల్య వివాహాల నివారణ వంటి



అంశాలపై పనిచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అవసరమైన సలహాలు, సహాయ సహకారాలు అందించడం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసి కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, శుక్రవారం జెండర్ రిసోర్స్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు రజిని, రాజు, కుమారస్వామి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పాపను తల్లికి అప్పగించిన దామెర పోలీసులు

దామెర, మే 27:ప్రభాత వార్త

దామెర మండల కేంద్రంలో తప్పిపోయిన చిన్నారిని దామెర పోలీసులు అప్రమత్తంగా స్పందించి క్షేమంగా గుర్తించి తల్లికి అప్పగించారు.వివరాల్లోకి వెళ్తే... ఈ రోజు మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో సీతారాంపురం, పరకాల గ్రామానికి చెందిన మొర్రి మోనిక భర్త తిరుపతి దంపతుల కుమార్తె తన్విక (3) చుట్టుప్రక్కల పిల్లలతో ఆడుకుంటూ కనిపించకుండా పోయింది.చిన్నారి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా, సమాచారం అందుకున్న దామెర పోలీసులు వెంటనే స్పందించారు. గ్రామంలో పలుచోట్ల గాలింపు చర్యలు చేపట్టి, చుట్టుప్రక్కల



ప్రాంతాల్లో వెతికారు. అనంతరం చిన్నారిని సురక్షితంగా గుర్తించి తల్లి మొర్రి మోనికకు అప్పగించారు.పోలీసుల వేగవంతమైన చర్యలపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

శాయంపేట సీఐ వై. సుధాకర్ రెడ్డి

దామెర, మే 27:ప్రభాత వార్త

ప్రజల భద్రత, నేరాల నియంత్రణ మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని శాయంపేట సీఐ వై. సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో జరిగే వివిధ సంఘటనల సమయంలో సీసీ కెమెరాల దృశ్యాలు నేరస్తులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని వివరించారు. గ్రామస్తుల సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సీఐ సూచనలపై వెంటనే స్పందించిన కొన్ని గ్రామాల సర్పంచ్లు, పాత సీసీ కెమెరాల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సీసీ కెమెరా టెక్నీషియన్ అనిల్కు నగదు అందజేశారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెరుగుతుందని సీఐ తెలిపారు.

## త్యాగమూర్తి రమాబాయి ఆశయాలను స్మరిస్తూ నందికొండలో ఘన నివాళులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 27

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, రాజకీయ పోరాటాల వెనుక రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు, బాబా సాహెబ్ అంబేద్కర్ విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసిస్తున్న సమయంలో ఆమె ఎన్నో ఆర్థిక ఇబ్బందులను, పిల్లల మరణాల వంటి వ్యక్తిగత ప్రాణ సంకటాలను ఎదుర్కొని కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు ఈనాడు అడ్డు నిలవలేదని గుర్తు చేశారు. సమాజ మార్పు కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని దారా పోసిన రమాబాయి అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆమె పడిన శ్రమను చేసిన త్యాగాలను భవిష్యత్ తరాలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు,ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు యాదగిరి(యాది), పాల్ రాజు, జగదీష్, ప్రమోద్, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు కే రామదాసు, భారతీయ జనతా పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గణేష్ తంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తగిలి పాడి గేదె మృతి

అడ్డగూడూరు, మే 27 (ప్రభాత వార్త):

మండల కేంద్రానికి చెందిన ఎండి అబ్దుల్ ఖాలిక్ పాడి గేదె పెద్ద చెరువు కట్ట పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేస్తూ వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

## రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేయాలని ధర్నా

భువనగిరి రూరల్ మే 27 ప్రభాతవార్త

భువనగిరి పట్టణ కేంద్రంలోని నల్గొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చివరిస్తా వరకు రోడ్డు విస్తరణకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేయడాన్ని వ్యతిరేకిస్తూ బాధితులు బుధవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు అఖిలపక్షం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు కోల్పోతున్న వారికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, బాధితులకు న్యాయం చేయకుండా జెసిబి తో ఇండ్లు కూల్చడం సమంజసమేనా అని ప్రశ్నించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు బాధిత కుటుంబాలు అకిలపక్ష నాయకులతో కలిసి నిరసన చేపట్టారు.బాధిత కుటుంబాలకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారో తెలపాలని డిమాండ్ చేశారు.గతంలో అనేక రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరిగాయని బాధిత కుటుంబాలను ఒప్పించి అఖిలపక్ష మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం వారికి నోటీసులు ఇచ్చిన తర్వాత రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకోవడంతో బాధితులను దూషిస్తూ,తోపులాటల మధ్య పోలీసుల సహకారంతో నిరసన కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేసి మున్సిపల్ కార్యాలయంలోకి ప్రవేశించినట్లు సమాచారం

## సన్మాన సభను విజయవంతం చేయండి

మోత్కూర్ మే 27 ప్రభాతవార్త

తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ ఆచారి తల్లి కాసోజు శంకరమ్మ కు మహిళా కమిషన్ సభ్యురాలిగా నియామకమైన సందర్భంగా ఈనెల 29న సన్మాన సభ జరుగుతుందని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ముఖ్య అతిథులు హాజరవుతారని మోత్కూర్ అడ్డగపాల్గొనాలని కోరారు.